ఆర్టీసీ స్థలాలకు చెవిరెడ్డి స్కెచ్



2


TELTEL/2021/81079

తెలుగు జాతీయ దినపత్రిక


# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

మంగళవారం జూన్ 25,2024








సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ మంగళవారం జూన్ 25,2024పేజీలు :8 వెల :రూ 6/-




## తెలంగాణ అభివృద్ధికి చేయూత నివ్వండి

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**
ఢిల్లీలో సీఎం బిజీ బిజీగా ఉన్నారు. పలువురు కేంద్రమంత్రులను, ఏఐసీసీ అగ్రనేతలను ముఖ్యమంత్రి కలవనున్నారు. రాష్ట్ర సమస్యలను కేంద్రమంత్రుల దగ్గరికి సీఎం తీసుకెళ్లనున్నారు. ఇందులో భాగంగానే మధ్యాహ్నం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలు భేటీ అయ్యారు.రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీల భేటీ ముగిసింది. డిఫెన్స్ భూములు, వరంగల్లో సైనిక్ స్కూల్ ఏర్పాటు ఇతర అంశాల గురించి రాజ్‌నాథ్ సింగ్‌కి విజ్ఞప్తి చేశారు. రక్షణ భూముల బదలాయింపుపై రాజ్‌నాథ్ సింగ్‌కు రేవంత్ విజ్ఞాపనలు ఇచ్చారు. హైదరాబాద్ నగరంలో రహదారులు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ పరిధిలో ఉన్న భూములు కేటాయించాలని రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం కోరారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు మెహిదీపట్నం రైతు బజార్ వద్ద స్కైవాక్ నిర్మిస్తున్నామని, ఇందుకోసం అక్కడ ఉన్న రక్షణ శాఖ భూమి 0.21 హెక్టార్లను బదిలీ చేయాలని కేంద్రమంత్రిని సీఎం కోరారు. రాష్ట్రంలో స్కై వేల నిర్మాణం, రక్షణ శాఖ భూముల బదలాయింపులపై రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ చర్చించారు.

## కేబినెట్ విస్తరణ పైనే చర్చలన్నీ!

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఉన్నారు. ఆయన వెంట మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క ఉన్నారు. వీరితో వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ జత కలువనున్నారు. ఆయన ఈ రోజు ఢిల్లీ వెళుతున్నారు. ముఖ్యనేతలంతా ఢిల్లీలో ఉండటం ప్రాధాన్యం సంతరించుకుంది. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంది. ఆ అంశంపై ఢిల్లీ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించే అవకాశం ఉంది. మంత్రి పదవి కోసం ఆశావాహులు చాలా మంది ఉన్నారు. ఇటీవల పార్టీలో చేరిన పోచారం శ్రీనివాస రెడ్డికి బెర్త్ ఖాయం అనే వార్తలు వినిపిస్తున్నాయి. సామాజిక సమీకరణాల ఆధారంగా ఎంపిక చేసే అవకాశం ఉంది.

**మంత్రివర్గ విస్తరణ..!!**
మంత్రివర్గ విస్తరణ, పార్టీలో చేరికల గురించి హైకమాండ్‌తో సీఎం రేవంత్ డిస్కష్ చేస్తారు. పోచారం శ్రీనివాస రెడ్డి, తర్వాత జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేరారు. 20 మంది వరకు పార్టీలో చేరతారని కాంగ్రెస్ నేత దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతోపాటు రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ పదవి ఈ నెల 27వ తేదీతో ముగియనుంది. కొత్త పీసీసీ చీఫ్ నియమించాల్సి ఉంది. సీఎం పదవితోపాటు పీసీసీ చీఫ్ మిగతా 2 పేజీలో

## భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

**42 మందికి స్థానచలనం**
**ఇద్దరు ఐపీఎస్‌లకు కూడా..**
**విద్యుత్ శాఖకు రొనాల్డ్ రాస్**
**ఆర్థిక శాఖకు సందీప్‌కుమార్ సుల్తానియా**
**వాణిజ్య పన్నులు, ఎక్సైజ్‌కు ఎస్ఏఎం రిజ్వీ**

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**
రాష్ట్ర ప్రభుత్వం భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేసింది. పలు కీలక శాఖలకు ఉన్నతాధికారులను మార్చింది. మరికొందరికి అదనపు బాధ్యతలు అప్పగించింది. వెయిటింగ్‌లో ఉన్న కొందరు ఐఏఎస్‌లకు పోస్టింగులు ఇచ్చింది. ఇద్దరు ఐపీఎస్ అధికారులను కూడా బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. మొత్తంగా 42 మంది ఐఏఎస్ అధికారులకు మిగతా 2 పేజీలో

## ఆదివాసీ మహిళకు

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పరామర్శ**



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**
నాగర్‌కర్నూల్ జిల్లాలో వేధింపులకు గురైన ఆదివాసీ మహిళ ఈశ్వరమ్మ వైద్యానికి ఎంత ఖర్చయినా ప్రభుత్వమే భరిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఆమెను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని నిమ్స్ డైరెక్టర్‌ను ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ.. ఈశ్వరమ్మ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భట్టి విక్రమార్క తెలిపారు.

## కొలువు దీరిన లోకసభ

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**
తొలి రోజు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల ఎంపీలు తెలుగులో ప్రమాణం చేయడం విశేషం. తొలుత ఎన్డీయే మంత్రివర్గంలోని కేంద్రమంత్రులు జి.కిషన్‌రెడ్డి (భాజపా), కింజరాపు రామ్మోహన్ నాయుడు (తెదేపా), పెమ్మసాని చంద్రశేఖర్ (తెదేపా), బండి సంజయ్ (భాజపా), భూపతిరాజు శ్రీనివాసవర్మ (భాజపా) తెలుగులో ప్రమాణస్వీకారం చేశారు. మంత్రిమండలి సభ్యుల ప్రమాణం పూర్తయిన తర్వాత ఆంగ్ల అక్షరమాల క్రమం ప్రకారం రాష్ట్రాలకు చెందిన ఎంపీలు ప్రమాణం చేశారు.తొలుత ఏపీ ఎంపీల అవకాశం రాగా.. అందులోనూ కొందరు ఎంపీలు తెలుగులో ప్రమాణం చేశారు. వీరిలో మతుకుమిల్లి శ్రీభరత్, కలిశెట్టి అప్పలనాయుడు, దగ్గుబాటి పురందేశ్వరి, వల్లభనేని బాలశౌరి, కేశినేని శివనాథ్ (చిన్ని), లావు శ్రీకృష్ణ దేవరాయలు ఉన్నారు. మిగతావారు హిందీ, ఇంగ్లీష్‌లలో ప్రమాణం చేశారు. ఇక, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెదేపా ఎంపీ అప్పలనాయుడు తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా పంచెకట్టులో తొలిరోజు సభకు హాజరయ్యారు. అంతకుముందు కలిశెట్టి సైకిల్‌పై పార్లమెంట్‌కు రావడం విశేషం.



## అచ్చ తెలుగులో

**పంచెకట్టు.. తెలుగులో ప్రమాణం:**
**లోక్‌సభలో ఆకట్టుకున్న ఏపీ, తెలంగాణ ఎంపీలు**
**లోక్‌సభకు కొత్తగా ఎన్నికైన తెలుగు రాష్ట్రాల ఎంపీలు**

## సంజయ్‌కుమార్ పదవికి రాజీనామా చేయాలి

**భారాస నాయకులు**



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**
జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌లో చేరడాన్ని నిరసిస్తూ సోమవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారాస శ్రేణులు నిరసన చేపట్టాయి. జగిత్యాలలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, భారాస జగిత్యాల అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జడ్పీ ఛైర్‌పర్సన్ వసంత, మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ ఆధ్వర్యంలో అశోక్‌నగర్‌లోని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ నివాసాన్ని ముట్టడించారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని వారిని పంపించి వేశారు. తహసీల్ చౌరస్తాలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం జగిత్యాల జిల్లా పార్టీ మిగతా 2 పేజీలో

## చంద్రబాబుతో పోటీ.. రేవంత్ వ్యూహం

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**
ఏ చిన్న అజాగ్రత్తగా ఉన్నా.. తెలంగాణ వెనుకబడి పోతుందని రేవంత్ చెప్పారు. ఈ నేపథ్యంలో తాను కూడా.. రోజుకు 18 గంటలు పనిచేసేందుకు మానసికంగా సిద్ధమైనట్టు రేవంత్ రెడ్డి చెప్పారు. ఆ విధంగా అధికారులు.. మంత్రి వర్గ సహచరులు కూడా.. రోజుకు 18 గంటలపాటు కష్టపడేలా సిద్ధం కావాలని ఆయన సూచించారు. ఏపీతో పోటీ పడాల్సిన అవసరం ఇప్పుడు వచ్చిందని రేవంత్ రెడ్డి చెప్పారు. రాష్ట్రం పెట్టుబడుల సమీకరణ.. ఇతర ప్రాజెక్టుల నిర్మాణం వంటివి తీసుకున్నప్పుడు.. ఏపీతో గత ఐదేళ్లలో పెద్దగా పోటీ పడే అవకాశం రాలేదని.. కానీ, ఇప్పుడు అక్కడ చంద్రబాబు వచ్చిన తర్వాత.. పోటీ పడాల్సిన అవసరం వచ్చిందని రేవంత్ చెప్పారు. ఈ నెల 12న ఏపీ నూతన ముఖ్యమంత్రిగాచంద్రబాబు బాధ్యతలు చేపట్టారు. ఆ వెంటనే ఆయన పోలవరం సందర్శనకు వెళ్లారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అక్కడే ఉండి.. పోలవరం ప్రాజెక్టు తీరుతెన్నులను పరిశీలించారు. ఆ తర్వాత.. అమరావతి పర్యటనకు వెళ్లారు. అప్పుడు కూడా ఉదయం 10 గంటలకు పర్యటన ప్రారంభించి సాయంత్రం 5 గంటల వరకు అమరావతిలోనే నిర్ణయం... కాంగ్రెస్ లో వారికి కొత్త టెన్షన్!? వ్యూహం ఏంటి? రేవంత్ రెడ్డి ఇలా తాను 18 గంటలు కష్టపడతానని.. చంద్రబాబుతో పోటీ పడతానని చెప్పడం వెనుక చాలా పెద్ద వ్యూహమే ఉందని అంటున్నారు పరిశీలకులు. ఎందుకంటే.. అమరావతి



డెవలప్మెంట్‌పై బాబు దృష్టి పెట్టినతర్వాత..ఇప్పుడిప్పుడే పుంజుకుంటున్న హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతినే అవకాశం ఉంది. అదేసమయంలో పెట్టుబడులపైనా ప్రభావం పడుతుంది. ఇక, వలసలు కూడా పెరుగాయి. వీటిని మిగతా 2 పేజీలో

# కొలువు దీరిన లోకసభ

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి



తొలి రోజు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఎంపీలు తెలుగులో ప్రమాణం చేయడం విశేషం.

తొలుత ఎన్డీయే మంత్రివర్గంలోని కేంద్రమంత్రులు జి.కిషన్‌రెడ్డి (భాజపా), కింజరాపు రామ్మోహన్ నాయుడు (తెదేపా), పెమ్మసాని చంద్రశేఖర్ (తెదేపా), బండి సంజయ్ (భాజపా), భూపతిరాజు శ్రీనివాసవర్మ (భాజపా) తెలుగులో ప్రమాణస్వీకారం చేశారు. మంత్రిమండలి సభ్యుల ప్రమాణం పూర్తయిన తర్వాత ఆంగ్ల అక్షరమాల క్రమం ప్రకారం రాష్ట్రాలకు చెందిన ఎంపీలు ప్రమాణం చేశారు.తొలుత ఏపీ ఎంపీల కు అవకాశం రాగా.. అందులోనూ కొందరు ఎంపీలు తెలుగులో ప్రమాణం చేశారు. వీరిలో మతుకుమిల్లి శ్రీభరత్, కలిశెట్టి అప్పలనాయుడు, దగ్గుబాటి పురందేశ్వరి, వల్లభనేని బాలశౌరి, కేశినేని శివనాథ్ (చిన్ని), లావు శ్రీకృష్ణ దేవరాయలు ఉన్నారు. మిగతావారు హిందీ, ఇంగ్లీష్‌లలో ప్రమాణం చేశారు. ఇక, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెదేపా ఎంపీ అప్పలనాయుడు తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా పంచెకట్టులో తొలిరోజు సభకు హాజరయ్యారు. అంతకుముందు కలిశెట్టి సైకిల్‌పై పార్లమెంట్‌కు రావడం విశేషం.

# కేబినెట్ విస్తరణ పైనే చర్చలన్నీ!

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంది. ఆ అంశంపై ఢిల్లీ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించే అవకాశం ఉంది. మంత్రి పదవి కోసం ఆశవాహులు చాలా మంది ఉన్నారు. ఇటీవల పార్టీలో చేరిన పోచారం శ్రీనివాస రెడ్డికి బెర్త్ ఖాయం అనే వార్తలు వినిపిస్తున్నాయి. సామాజిక సమీకరణాల ఆధారంగా ఎంపిక చేసే అవకాశం ఉంది.

మంత్రివర్గ విస్తరణ..!!

మంత్రివర్గ విస్తరణ, పార్టీలో చేరికల గురించి హైకమాండ్‌తో సీఎం రేవంత్ డిస్కష్ చేస్తారు. పోచారం శ్రీనివాస రెడ్డి, తర్వాత జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేరారు. 20 మంది వరకు పార్టీలో చేరతారని కాంగ్రెస్ నేత దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతోపాటు రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ పదవి ఈ నెల 27వ తేదీతో ముగియనుంది. కొత్త పీసీసీ చీఫ్ నియమించాల్సి ఉంది. సీఎం పదవితోపాటు పీసీసీ చీఫ్ పదవి ఒకరికే ఇవ్వరు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రేవంత్.. పీసీసీ చీఫ్‌గా ఇన్నాళ్లూ కొనసాగారు. మరొకరికి పీసీసీ చీఫ్ పదవి ఇచ్చే ఛాన్స్ ఉంది.

కేంద్రమంత్రులతో భేటీ..!!

ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి పలువురు కేంద్రమంత్రులను కలిసే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి కార్యాలయం కేంద్రమంత్రులను సమయం కోరిందని తెలిసింది. విభజన హామీల అమలు, ఇతర అంశాల గురించి కేంద్రమంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్ చర్చించే అవకాశం ఉంది.

రక్షణ శాఖ భూమలు కేటాయించాలి

ఢిల్లీలో సీఎం బిజీ బిజీగా ఉన్నారు. పలువురు కేంద్రమంత్రులను, ఏఐసీసీ అగ్రనేతలను ముఖ్యమంత్రి కలవనున్నారు. రాష్ట్ర సమస్యలను కేంద్రమంత్రుల దగ్గరికి సీఎం తీసుకెళ్లనున్నారు. ఇందులో భాగంగానే మధ్యాహ్నం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలు భేటీ అయ్యారు.

రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీల భేటీ

ముగిసింది. డిఫెన్స్ భూములు, వరంగల్లో సైనిక్ స్కూల్ ఏర్పాటు ఇతర అంశాల గురించి రాజ్‌నాథ్ సింగ్‌కి విజ్ఞప్తి చేశారు. రక్షణ భూముల బదలాయింపుపై రాజ్‌నాథ్ సింగ్‌కు రేవంత్ విజ్ఞాపనలు ఇచ్చారు. హైదరాబాద్ నగరంలో రహదారులు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ పరిధిలో ఉన్న భూములు కేటాయించాలని రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం కోరారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు మెహిదీపట్నం రైతు బజార్ వద్ద స్కైవాక్ నిర్మిస్తున్నామని, ఇందుకోసం అక్కడ ఉన్న రక్షణ శాఖ భూమి 0.21 హెక్టార్లను బదిలీ చేయాలని కేంద్రమంత్రిని సీఎం కోరారు. రాష్ట్రంలో స్కై వేల నిర్మాణం, రక్షణ శాఖ భూముల బదలాయింపులపై రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ చర్చించారు.

# చంద్రబాబుతో పోటీ.. రేవంత్ వ్యూహం

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి



ఏపీలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం వచ్చిన దరిమిలా.. అక్కడ చంద్రబాబు రోజుకు 18 గంటల పాటు కష్టపడుతున్నారని.. దీంతో ఏపీ అభివృద్ధిలో దూసు కుపోవడం ఖాయమని చెప్పారు. ఈ నేపథ్యంలో ఏపీతో తెలంగాణ కూడా పోటీ పడాల్సిన అవసరం ఉందన్నారు. ఏ చిన్న అజాగ్రత్తగా ఉన్నా.. తెలంగాణ వెనుకబడి పోతుందని రేవంత్ చెప్పారు. ఈ నేపథ్యంలో తాను కూడా.. రోజుకు 18 గంటలు పనిచేసేందుకు మానసికంగా సిద్ధమైనట్టు రేవంత్ రెడ్డి చెప్పారు. ఆ విధంగా అధికారులు.. మంత్రి వర్గ సహచరులు కూడా.. రోజుకు 18 గంటలపాటు కష్టపడేలా సిద్ధం కావాలని ఆయన సూచించారు. ఏపీతో పోటీ పడాల్సిన అవసరం ఇప్పుడు వచ్చిందని రేవంత్ రెడ్డి చెప్పారు. రాష్ట్రం పెట్టుబడుల సమీకరణ.. ఇతర ప్రాజెక్టుల నిర్మాణం వంటివి తీసుకున్నప్పుడు.. ఏపీతో గత ఐదేళ్లలో పెద్దగా పోటీ పడే అవకాశం రాలేదని.. కానీ, ఇప్పుడు అక్కడ చంద్రబాబు వచ్చిన తర్వాత.. పోటీ పడాల్సిన అవసరం వచ్చిందని రేవంత్ చెప్పారు. %ూశ్రీంశీ =ుఓ% – 'బీజేపీ వైపు మిథున్ చూపు'... ప్రమాణం అనంతరం క్లారిటీ! కాగా, ఈ నెల 12న ఏపీ నూతన ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టారు. ఆ వెంటనే ఆయన పోలవరం సందర్శనకు వెళ్లారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అక్కడే ఉండి.. పోలవరం ప్రాజెక్టు తీరుతెన్నులను పరిశీలించారు. ఆ తర్వాత.. అమరావతి పర్యటనకు వెళ్లారు. అప్పుడు కూడా ఉదయం 10 గంటలకు పర్యటన ప్రారంభించి సాయంత్రం 5 గంటల వరకు అమరావతిలోనే ఉన్నారు. ఆ తర్వాత.. మంత్రి వర్గ శాఖలు కేటాయించడం, స్పీకర్ ఎన్నిక, సభల నిర్వహణ, పార్టీ పరంగా కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడం.. ఇలా నిత్యం బిజీబిజీగా గడిపిన విషయం తెలిసిందే. ఇక, త్వరలోనే చంద్రబాబు జిల్లాల పర్యటనను ప్రారంభించనున్నారు. కాంగ్రెస్ లో వారికి కొత్త టెన్షన్!? వ్యూహం ఏంటి? రేవంత్ రెడ్డి ఇలా తాను 18 గంటలు కష్టపడతానని.. చంద్రబాబుతో పోటీ పడతానని చెప్పడం వెనుక చాలా పెద్ద వ్యూహమే ఉందని అంటున్నారు పరిశీలకులు. ఎందుకంటే.. అమరావతి డెవలప్మెంట్‌పై బాబు దృష్టి పెట్టిన తర్వాత..ఇప్పుడిప్పుడే పుంజుకుంటున్న హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతినే అవకాశం ఉంది. అదేసమయంలో పెట్టుబడులపైనా ప్రభావం పడుతుంది. ఇక, వలసలు కూడా పెరుగాయి. వీటిని ముందుగానే అంచనా వేసుకున్న రేవంత్.. చాలా వ్యూహాత్మకంగా.. మీరు ఎవరూ వెళ్లొద్దు.. అక్కడ ఉన్నట్టుగానే ఇక్కడ కూడా.. పాలనా వ్యవస్థను తీసుకువస్తాం.. అని చెప్పకనే చెబుతున్నారు. మరి ఈ వ్యూహం ఏమేరకు సక్సెస్ అవుతుందో చూడాలి.

# ఆర్టీసీ స్థలాలకు చెవిరెడ్డి స్కెచ్

## లీజు పేరిట విలువైన భూములకు ఎసరు

## వైకాపా పాలనలో 'పోటీ' లేకుండా సాగిన దందా



అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

రూ.కోట్ల విలువైన ఆర్టీసీ స్థలాలను తిరుపతికి చెందిన వైకాపా నేత, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచి ఓటమిపాలైన చెవిరెడ్డి భాస్కరరెడ్డి కారుచౌకగా కొట్టేశారు. ఆయన తనయుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి చెందిన సీఎంఆర్ ఇన్‌ఫ్రా ప్రైవేటు లిమిటెడ్ పేరిట ఆర్టీసీ స్థలాలకు అగ్రిమెంట్ చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఒంగోలు, అద్దంకి డిపోల పరిధిలోని స్థలాలను లీజు పేరుతో దక్కించుకున్నారు. గత ఏడాది నవంబరులో ఆర్టీసీ అధికారులు వీటికి టెండర్లు పిలవగా.. ఈ ఏడాది ఫిబ్రవరిలో పదిహేనేళ్లకు లీజు ఒప్పందం చేసుకున్నారు. ఈ స్థలాల కోసం పలువురు పోటీపడినా వారిని బెదిరించి.. వారంతట వారే టెండర్ల నుంచి తప్పుకొనేలా చేసి, కుమారుడి సంస్థకు కట్టబెట్టినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

ఒంగోలు డిపో పరిధిలో 1978 చదరపు అడుగుల స్థలానికి... నెలకు రూ.2.26 లక్షలు (జీఎస్టీ అదనం) చెల్లించేలా ఒప్పందం చేశారు. వాస్తవానికి... ఇక్కడ టెండర్ల ప్రక్రియలో ముగ్గురు వ్యక్తులు పాల్గొన్నారు. మొదటి వ్యక్తి తాను లీజు కట్టలేనని పక్కకు తప్పుకోవడంతో...రెండోదిగా ఉన్న సీఎంఆర్ ఇన్‌ఫ్రా సంస్థకు టెండరు దక్కింది. తొలివ్యక్తిని బెదిరించడంతో ఆయన తప్పుకొన్నట్లు సమాచారం. ఆరు నెలల పాటు కన్‌స్ట్రక్షన్ పీరియడ్‌గా నిర్ణయించి ఎటువంటి లీజూ వసూలు చేయరాదని ఒప్పంద సమయంలో నిర్ణయించారు. ప్రస్తుతం బాపట్ల జిల్లా పరిధిలో ఉన్న అద్దంకి డిపోనకు ఆగ్నేయంగా ఉన్న 1970 చదరపు అడుగుల స్థలాన్ని సైతం సీఎంఆర్ ఇన్‌ఫ్రానే తీసుకుంది. నెలకు రూ.62 వేలు చొప్పున లీజు చెల్లించేలా టెండర్లు దక్కించుకుంది. ఇక్కడ కూడా ఇంతవరకు ఎటువంటి పనులూ చేపట్టలేదు.

లీజులు రద్దు చేయాలి: ఎమ్మెల్యే దామచర్ల

ఆర్టీసీ ఆర్ఎం సుధాకర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

ఒంగోలు డిపో ఆవరణలో లీజుకు ఇచ్చిన స్థలాన్ని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సోమవారం సాయంత్రం పరిశీలించారు. సంస్థ ఆర్ఎం సుధాకర్‌తో మాట్లాడి లీజు వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెవిరెడ్డి భాస్కరరెడ్డి... ఆయన కుమారుడు మోహిత్ రెడ్డి పేరుతో సీఎంఆర్ ఇన్‌ఫ్రా సంస్థను ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా 17 జిల్లాల్లో విలువైన భూములు అడ్డగోలుగా దక్కించుకున్నారని ఆరోపించారు. ఒంగోలులో స్థలం చదును పనులు ఆపించామని... మిగతా పదహారు చోట్లా నిలిపేస్తామని పేర్కొన్నారు. గతంలోనూ ఇక్కడ ఉండే ఆయన (మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి) బస్టాండ్ ఎదుట ఉన్న వాణిజ్య సముదాయాన్ని... తన అనుయాయులకు 33 ఏళ్లకు కారుచౌకగా లీజులకు ఇప్పించారని ఆరోపించారు. ఈ అక్రమాలను సీఎంవో దృష్టికి తీసుకువెళ్లి... ఆయా ఒప్పందాలు వెంటనే రద్దు చేయాలని కోరామన్నారు. జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

టంగుటూరులోనూ అదే తీరు...

టంగుటూరులో రైల్వేస్టేషన్ ఎదుట 8 ఎకరాల విస్తీర్ణంలో ఆర్టీసీ బస్టాండ్ ఉంది. బస్సుల రాకపోకలకు వీలుగా రెండు ఎకరాలు ఉంచి... మిగతా ప్రాంతంలో పచ్చదనం పెంపునకు చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం ఇక్కడ భారీ వృక్షాలు ఉన్నాయి. ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న ఈ స్థలంలో... సుమారు అర ఎకరం భూమిని వైకాపా ప్రభుత్వం లీజుకు కట్టబెట్టింది. ఒప్పందం చేసుకున్న వారు అక్కడి వృక్షాలను మూడు రోజులుగా నరికేస్తూ... చదును చేస్తున్నారు. స్థానికులు ఆరా తీయడంతో లీజు వ్యవహారం సోమవారం బయటకు వచ్చింది. ఈ విషయమై ఒంగోలు డిపో మేనేజర్ ధర్మవరపు శ్రీనివాసరావును వివరణ కోరగా... స్థలం ఎవరు లీజుకు తీసుకున్నారు, ఎంత స్థలం ఇచ్చారన్నది రికార్డులు చూసి చెప్పాల్సి ఉందని తెలిపారు.

# సంజయ్‌కుమార్ పదవికి రాజీనామా చేయాలి

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌లో చేరడాన్ని నిరసిస్తూ సోమవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారాస శ్రేణులు నిరసన చేపట్టాయి. జగిత్యాలలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, భారాస జగిత్యాల అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జడ్పీ ఛైర్‌పర్సన్ వసంత, మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ ఆధ్వర్యంలో అశోక్‌నగర్‌లోని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ నివాసాన్ని ముట్టడించారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని వారిని పంపించి వేశారు. తహసీల్ చౌరస్తాలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం జగిత్యాల జిల్లా పార్టీ నేతల సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ సంజయ్‌కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జడ్పీ వైస్‌ఛైర్మన్ హరిచరణ్ రావు, జడ్పీటీసీ సభ్యుడు భూమయ్య, రాయికల్ పురపాలక ఛైర్మన్ హన్మాండ్లు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
మంగళవారం జూన్ 25,2024
హైదరాబాద్

# మృతి దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



అక్షర విజేత గద్వాల జూన్ 24
/గద్వాల నియోజకవర్గం గట్టు మండలం మండల కేంద్రానికి చెందిన డ్రైవర్ పెద్ద నర్సింహులు అక్క నర్సమ్మ నిన్న రాత్రి అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి స్వగృహం చేరుకుని ఆయె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఎమ్మెల్యే వెంట ఎంపీపీ విజయ్ , వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మండలం పార్టీ అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బజారి, రాము, అంజి సాగర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను. కాపాడాలని తహసిల్దార్ కు. వినతి పత్రం అందజేసిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి



అక్షర విజేత మునగాల
నేడు మునగాల తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కార్యక్రమం సందర్భంగా. మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ. కొన్ని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని. తహసీల్దార్ ఆంజనేయిలు కి సమర్పించారు. ఈ సందర్భంగా. సత్యనారాయణ మాట్లాడుతూ. మండల పరిధిలో. అన్ని గ్రామాలలో ఉన్న. వివిధ దేవాలయాల భూములు. వక్ఫ్ బోర్డు భూములు. చెరువు శిఖాలు గ్రామ కంఠం భూములు. అసైన్డ్ భూములతో పాటు. వివిధ రకాల ప్రభుత్వ భూములను సర్వే చేపించి హద్దురాళ్లను ఏర్పాటు చేసి. ఆయా భూముల వద్ద. సర్వే నెంబర్లు. విస్తీర్ణంతో సహా. సూచిక బోర్డులను ఏర్పాటు చేసి. ఆయా గ్రామ పంచాయతీలలో. ఆయా దేవాలయాల వద్ద. అట్టి వివరాలను బహిరంగపరచి. అట్టి భూములు అన్యాక్రాంతం కాకుండా అక్రమ రిజిస్ట్రేషన్లు కాకుండా. కాపాడి. ఆయా గ్రామాలలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి. అదేవిధంగా ఆయా గ్రామాలలో ప్రభుత్వ భవనాలు ఏర్పాటు చేసేందుకు. గ్రామానికి అవసరమైన మేరకు ఉపయోగపడే విధంగా. చర్యలు తీసుకోని. మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని. తహసిల్దార్ ఆంజనేయులు ను. కోరినట్లు సత్యనారాయణ తెలిపారు.

# జాతీయ స్థాయి ఇన్స్పైర్ మనక్ పోటీలకు ఎంపిక



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థిని రూపొందించిన ప్రాజెక్టు జాతీయస్థాయి ఇన్స్పైర్ మనక్ పోటీలకు ఎంపికైంది 9వ తరగతి చదువుతున్న ముకుం అక్షర పటేల్ తన గైటడ్ టీచర్ రమావత్ శ్రీనివాస్ సహాయంతో కలిసి రూపొందించిన ప్రాజెక్టు "బైయోడీగ్రడబుల్ సీడింగ్ పాట్స్ ప్రమ్ పాడీ గ్రాస్" జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది డీఈఓ అశోక్, సైన్స్ అధికారి మధూకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చక్రపాణి లు అభినందించారు.

# ప్రజా పాలనతోనే ప్రజలకు న్యాయం

## ముఖ్యమంత్రి, స్పీకర్ మన జిల్లా వాసులే ఉండడం మన అదృష్టం

## ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అశోక్ ముదిరాజ్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
ప్రజా పాలనతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్ ముదిరాజ్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అశోక్ ముదిరాజ్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ అసెంబ్లీ స్పీకర్ కావడం వికారాబాద్ జిల్లా ప్రజల అదృష్టమని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వికారాబాద్ జిల్లా మీద అపూర్వమైన ప్రేమ ఉందని, వికారాబాద్ జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికే సాధ్యమని అన్నారు. రైతుల నేస్తం కాంగ్రెస్ ప్రభుత్వం అని, ఆగస్ట్ 15 వరకు రైతులకు రెండు లక్షల లోపు రుణాలను మాఫీ ఏకకాలంలో చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం కే సాధ్యమని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చెప్పిన ఆరు గ్యారెంటీలలో ప్రస్తుతం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పది లక్షల వరకు ఉచిత వైద్యం, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తుందని అన్నారు. త్వరలో మిగిలిన పథకాలను ప్రజలకు అందిస్తుందని అన్నారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో వికారాబాద్ జిల్లా అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జ్ పామేన భీమ్ భరత్ సహకారంతో నవాబు పేట్ మండలానికి అధిక నిధులు తీసుకువచ్చి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటామని అన్నారు.

# తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై బెల్ట్స్ అందజేసినా పూర్వ విద్యార్థి యాదగిరి



అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం మండల్ తుమ్మలూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలని ప్రయివేట్ పాఠశాలకి దీటుగా తయారు చేయాలనే సంకల్పంతో పూర్వ విద్యార్థి కటికెల.యాదగిరి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకి టై మరియు బెల్ట్స్ అందజేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలని అభివృద్ధి చేయటంలో భాగంగా, విద్యార్థుల సంఖ్యని పెంచాలంటే నాణ్యమైన విద్యని అందించటంతో పాటు, మంచి డ్రెస్ కోడ్ ఉంటే బాగుంటుందని భావిస్తూ ఈరోజు తుమ్మలూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకి టై మరియు బెల్ట్స్ ని డొనేట్ చేయటం జరిగిందన్నారు.అలాగే తుమ్మలూరులోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండటంతో గత కొన్ని నెలల నుండి ఇద్దరు వాలంటీర్లని, ఒక అటెండర్ ని అందించటంతో పాటు ఈరోజు విద్యార్థులకి టై మరియు బెల్ట్స్ ని అందజేసినందుకు గ్రామ యువకుడు యాదగిరి,కి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ , ఏఏపిసిచైర్మన్ జ్యోతి , ఉపాధ్యాయులు రాజేష్, జ్యోత్స్న, సువర్ణ, హంస, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దవాగును పరిశీలించిన ఆర్ఎస్ ప్రవణ్ కుమార్



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కొమురంభీం జిల్లా కాగజ్ నగర్, దహేగాం ప్రధానరహదారి సమీపంలోని అందవెల్లి పెద్దవాగుపైనిర్మించిన తాత్కాలిక వంతెన వరద తాకిడికి కొట్టుకు పోయింది. సోమవారం ఉదయం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూలిన తాత్కాలిక వంతెనను పరిశీలించారు. వంతెన కూలిపోవడం వల్ల మూడు మండలాలకు రాకపోకలునిలిచిపోయాయని బ్రిడ్జి నిర్మాణం త్వరగా చేపట్టాలని అధికారులను కోరారు. వారి వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

# మునగాల మండలంలో అన్నిగ్రామాల ప్రభుత్వ భూములను. కాపాడాలని తహసిల్దార్ కు. వినతి పత్రం అందజేసిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ.



అక్షర విజేత మునగాల
నేడు మునగాల తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కార్యక్రమం సందర్భంగా. మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ. కొన్ని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని. తహసీల్దార్ ఆంజనేయిలు కి సమర్పించారు. ఈ సందర్భంగా. సత్యనారాయణ మాట్లాడుతూ. మండల పరిధిలో. అన్ని గ్రామాలలో ఉన్న. వివిధ దేవాలయాల భూములు. వక్ఫ్ బోర్డు భూములు. చెరువు శిఖాలు గ్రామ కంఠం భూములు. అసైన్డ్ భూములతో పాటు. వివిధ రకాల ప్రభుత్వ భూములను సర్వే చేపించి హద్దురాళ్లను ఏర్పాటు చేసి. ఆయా భూముల వద్ద. సర్వే నెంబర్లు. విస్తీర్ణంతో సహా. సూచిక బోర్డులను ఏర్పాటు చేసి. ఆయా గ్రామ పంచాయతీలలో. ఆయా దేవాలయాల వద్ద. అట్టి వివరాలను బహిరంగపరచి. అట్టి భూములు అన్యాక్రాంతం కాకుండా అక్రమ రిజిస్ట్రేషన్లు కాకుండా. కాపాడి. ఆయా గ్రామాలలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి. అదేవిధంగా ఆయా గ్రామాలలో ప్రభుత్వ భవనాలు ఏర్పాటు చేసేందుకు. గ్రామానికి అవసరమైన మేరకు ఉపయోగపడే విధంగా. చర్యలు తీసుకోని. మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని. తహసిల్దార్ ఆంజనేయులు ను. కోరినట్లు సత్యనారాయణ తెలిపారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: ఎస్ఐ లక్ష్మీ భార్గవి




అక్షరవిజేత, మధిర
యువత మత్తు పదార్థాలకు గంజాయికి దూరంగా ఉండాలని మధిర రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవిసూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం కారణంగా యువత జీవితాలు దుర్భరమవుతున్నాయని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని అన్నారు. గంజాయిపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. ఇప్పటికే బృందాలుగా ఏర్పడి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. గంజాయి రహిత గా చేయాలన్నదే తమ ధ్యేయమని అన్నారు. గంజాయికి బానిసలుగా మారి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకొంటుందని, దాని వల్ల తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లు గొప్యంగా ఉంచుతామని అన్నారు. గంజాయి రహిత మధిర కోసం కృషి చేస్తామన్నారు.

# మడిపల్లిలో పాడి రైతులకు అవగాహన..



సోమవారం రోజు మడుపల్లి గ్రామంలో హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ పాల డైరీ వారి ఆధ్వర్యంలోపాడి రైతుల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినదిఇట్టి కార్యక్రమంలో పాడి గేదెలకు వ్యాపించే సీజనల్ వ్యాధుల గురించిగేదెలకు వాడవాల్సిన మిటమిన్ ల గురించి అలాగే డైరీ కి పంపించే పాల శుభ్రత గురించి అవగాహన కల్పించడంజరిగినది ఈకార్యక్రమంలో హైదరాబాద్ రీజనల్ ఇంచార్జ్ వరప్రసాద్ ఏరియా మేనేజర్ జ్యోతిష రెడ్డి వెటర్నరీ డాక్టర్ డైరీ మేనేజర్ దిరిసల. గోపి రూట్ మేనేజర్ చెరుకూరి సురేష్ ప్లాంట్ ఆపరేటర్ వూట్ల.నవీన్ అలాగే అలాగే మడుపల్లి లో ఉన్న పిఎన్ఆర్ డైరీ ఓనర్ పుచ్చకాయల వెంకట్ నారాయణ మరో డైరీ ఓనర్ జల ప్రవీణ్ పుచ్చకాయల గాంధీ పంగా శేషగిరి రావు అలాగే డైరీ కి పాలు సప్లై చేసే ధూపాటి అనిల్ ఎర్రమల రామకృష్ణారెడ్డి శీలం శ్రీనివాస్ రెడ్డి అలాగే మడుపల్లి పాడి రైతులు పాల్గొనడం జరిగినది.

## చోల్లేటి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు బ్యాగులు పెన్సిల్ అందజేయుట





అక్షర విజేత దేవరకొండ రూరల్ :-

దేవరకొండ మండలం కట్టకొమ్ము తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ పేద విద్యార్థులకు చోల్లేటి ట్రస్ట్ సౌజన్యం సహకారంతో చోల్లేటి భాస్కరాచారి పేద విద్యార్థులకు స్కూల్ ఆవరణలో స్కూల్ బ్యాగులను, పెన్సిళ్లు, పెన్నులను అందించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, గ్రామ సర్పంచ్ శివయ్య, జాతీయ అవార్డు గ్రహీతలు చోల్లేటి భాస్కరాచారి, రాసమల్ల నాగయ్య ముదిరాజ్, కూరెళ్ళ కృష్ణచారి, పాఠశాల ఉపాధ్యాయులు పాండురంగారెడ్డి, కాంతయ్య వారు విద్యార్థులకు పెన్సిల్ పెన్నులు బ్యాగులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్య అనేది మనిషికి జ్ఞానాన్ని సామాజిక అభివృద్ధిని అందిస్తుందని విద్యతోటే ప్రపంచాన్ని జయించొచ్చని నేటి బాలలే రేపటి పౌరులు అని మీరందరూ మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తెచ్చి భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడాలని కోరారు. వీరి వెంట తిరుమల రావు, చోల్లేటి మణికంఠ ఉన్నారు.

## శనిగరం జలాశయాన్ని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి క్షేత్ర స్థాయిలో సందర్శించారు.



అక్షర విజేత సిద్దిపేట

రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు సోమవారం కోహెడ మండలంలోని శనిగరం జలాశయాన్ని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఈ జలాశయం 1 టిఎంసి నీటి సామర్థ్యంతో కోహెడ, బెజ్జంకి మండలాల్లో 5100 ఎకరాలకు సాగునీరు అందించడం అలాగే ఇటీవల 2 కోట్ల 78 లక్షల నిర్మాణ వ్యయంతో స్క్రీన్ వాల్ నూ నిర్మించామని ఇరిగేషన్ శాఖ అధికారులు మ్యాపును చూపిస్తూ కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ మధ్య తరహా జలాశయం రెండు మండలాలలో సుమారు 10 గ్రామాలకు సాగునీరు అందించే ఈ జలాశయాన్ని రక్షణకు సంబంధించి ప్రభుత్వం నుండి అన్ని విధాల సహకారం ఉంటుందని తెలిపారు. ఈ జలాశయం కు నాచురల్ ఫ్లో ఉన్నందున భారీ వర్షాలు కురిసినప్పుడు జలాశయాన్ని ఇరిగేషన్ శాఖ అధికారులు ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలి. ఎక్కడ ఎలాంటి సమస్య ఏదైనా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అలాగే నీరు మత్తడి నుండి దూకే క్రమంలో పర్యటకులకు లోనికి పోకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు.
కలెక్టర్ వెంట ఇరిగేషన్ శాఖ డీఈ విద్యాసాగర్ కోహెడ తాసిల్దార్ సురేఖ తదితరులు ఉన్నారు.

## పోలీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం.



అక్షర విజేత రామకృష్ణాపూర్

రామకృష్ణాపూర్ పట్టణంలోని పోలీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ లోని బాలికల ఉన్నత పాఠశాలలో ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడైన శేఖర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో 20వేల రూపాయల బుక్స్, పెన్నులు, పెన్సిల్, పౌచెస్, స్కేల్స్ మొదలైన ఏడు రకాల స్టేషనరీ ఐటమ్స్ లను విద్యార్థినులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శేఖర్ బాబు మాట్లాడుతూ రామకృష్ణాపూర్ పోలీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏర్పడి ఏడు సంవత్సరాలు పూర్తయిన శుభ సందర్భంగా ఏడు రకాల వస్తువులను విద్యార్థినులకు పంపిణీ చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొన్న పోలీస్ మిత్రులకు ధన్యవాదాలు తెలుపుతూ, అదేవిధంగా ఇంతకుముందు రామకృష్ణాపూర్ లో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలుపుతూ భవిష్యత్తులో అవసరమైన ప్రతి చోట మా అసోసియేషన్ తరపున సాధ్యమైనంత సహాయం చేస్తామని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా అధ్యక్షులు శేఖర్ బాబు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బాలికలు మంచినీళ్లు తాగే విషయంలో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించి వారికి వాటర్ ప్యూరిఫైయర్ తన సొంత ఖర్చులతో ఇప్పిస్తానని హెచ్.ఎం అనురాధ కి హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సప్ప శ్రీనివాస్, రాజ్ కుమార్, కొల్లి రాజు, సతీష్ రామ్, శ్రీధర్, అక్కపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ లో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



అక్షర విజేత సిద్దిపేట

యువజన సర్వీసుల శాఖ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో హుస్నాబాద్ లో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించిన. స్థానిక శాసనసభ్యులు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న హుస్నాబాద్ మున్సిపల్ ఛైర్మన్ ఆకుల రజిత ,వైస్ చైర్మన్ అయిలేని అనిత, సిద్దిపేట కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి,ఆర్డీవో శ్రీరామమూర్తి , మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ ఇతర అధికారులు.హుస్నాబాద్ లో జరుగుతున్న మెగా జాబ్ మేళ కి మంచి స్పందన.. వేలాదిగా తరలి వచ్చిన నిరుద్యోగ యువత.హుస్నాబాద్ లో జరుగుతున్న మెగా జాబ్ మేళా కు దాదాపు 60 కి పైగా కంపెనీలు పాల్గొన్నాయి...5000 ఉద్యోగాల నియామకం చేపట్టడానికి లక్ష్యంగా పెట్టుకున్నారు.జాబ్ మేళా కి వచ్చిన వారికి ఇబ్బందులు కలగకుండా ఉండడానికి హెల్త్ క్యాంప్ లు ,బోజన వసతులు ఏర్పాటు.మంత్రి పొన్నం ప్రభాకర్ గారు,రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ యువజన సర్వీసుల శాఖ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళా కు జీరో నుండి పీజీ వరకు హుస్నాబాద్ నియోజవర్గం నుండి ఆన్లైన్ లో అప్లై చేసుకున్న వారు 6 వేల మంది ఉన్నారు.హుస్నాబాద్ జీరో టూ పీజీ వరకు జాబ్ మేళా లో పాల్గొనడానికి వచ్చిన వారికి స్వాగతం..మీకు ఎక్కడ ఏ కంపనీ లో జాబ్ కావాలంటే అక్కడ ఇంటర్వ్యూ కి అటెండ్ కావాలి.తదుపరి జాబ్ మేళా మండల స్థాయిలో నిర్వహిస్తాం.జాబ్ మేళా కోసం వేలాది గా యువత తరలివచ్చారు.వారందరికీ మంచి అవకాశం.మీకు ఉన్న నైపుణ్యం తో కావాల్సిన ఉద్యోగం తో ఇక్కడి నుండి వెళ్ళాలని కోరుతున్న.ఇవే కాకుండా విదేశాల్లో కూడా నర్సింగ్ , నిర్మాణ రంగం,ఇతర రంగాల్లో లక్షల్లో జీతాలు వచ్చే ఉద్యోగాలు ఉన్నాయి.మండలాల వారిగా ఇలాంటివి ఏర్పాటు చేస్తే గ్రామీణ ప్రాంతాల వారికి కూడా ఉద్యోగ అవకాశాలు వస్తాయి.రాత్రి 10 అయినా సరే ఇక్కడే ఉండి ఓపికగా ఇంటర్వ్యూ అటెండ్ కావాలి.హుస్నాబాద్ లో మొదటిసారి జాబ్ మేళా జరుగుతుంది.ప్రభుత్వం నుండి పకడ్బందీగా జాబ్ మేళా నిర్వహిస్తున్నాం.నిరుద్యోగులకు దాదాపు ఉద్యోగాలు వచ్చేలా అవకాశాలు కల్పించాలి..ఇవే కాకుండా పాల ఉత్పత్తి ,చేపల పెంపకం ,గ్రామీణ పరిశ్రమలు కల్పించేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి.గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి టూరిజం గా కూడా అభివృద్ధి చేస్తాం.ఎవరు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలి.అందరూ మంచిగా ఇంటర్వ్యూ చేస్తూ ఉద్యోగాలు పొందే లెటర్ లతో పోవాలి.ఉద్యోగాలు పొందే యువతకు అందరికీ శుభాకాంక్షలు..

## అందవెల్లి బ్రిడ్జ్ వద్ద సిర్పూర్ ఎమ్మెల్యే నిరవధిక దీక్ష



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ మండలం అందవెల్లి బ్రిడ్జ్ వద్ద సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు సోమవారం నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. భారీ వర్షనికి ఆదివారం ఉదయం తాత్కాలిక వంతెన కొట్టుకుపోయింది. ఇందుకు కారణం పనుల జాప్యం, ప్రభుత్వం నిధులను విడుదల చేయకపోవడమే అని ఆరోపిస్తూ బ్రిడ్జ్ పనులు పూర్తయ్యేవరకు దీక్షకొనసాగిస్తామన్నారు. జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్, నాయకులు కొంగ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర చరిత్రలో ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ...



అక్షర విజేత సిద్దిపేట

ఎస్ సీ ఎం సెల్ రాష్ట్ర నాయకులు బొమ్మల యాదగిరి...
రాష్ట్ర యుత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ..
రైతులకు ఏక కాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తున్న కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలుపుకుంటు వ్యవసాయన్ని పండగ చేయాలనే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని రైతు బిడ్డగా రైతున్నకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని సిద్దిపేట నియోజకవర్గంలో ముస్తాబద్ చౌరస్తా ఇందిరా గాంధీ విగ్రహం వద్ద పూజల హరికృష్ణ నియోజకవర్గ ఇంచార్జి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని సంబరాలు చేస్తు బాణసంచా కాల్చి , రైతులకు స్వీట్స్ పంచారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు భారీగా పాల్గొనడం జరిగినది

## సిద్దిపేట ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 71 ధరఖాస్తులు



అక్షర విజేత సిద్దిపేట

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ ఆద్వర్యంలో ప్రజావాణి కార్యక్రమ నిర్వహణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలు పరిష్కరించుకొవడానికి అర్జిదారులు ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కి అర్జి పెట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమం. సామాన్యులకు అందుబాటులో ఉండి తమ సమస్యలను విన్నవించుకుని పరిష్కరించుకొవడానికి ఓక చక్కని వేదిక ఈ ప్రజావాణి. సమస్యలు పట్టుకుని ఎంతో నమ్మకం తో కార్యాలయం కి వచ్చిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే విధంగా పని చేయ్యాలని జిల్లా అధికారులకు తెలిపారు. భూ సంబంధిత, రెండు పడక గదుల ఇళ్ళు, ఆసరా పింఛన్లు ఇతరత్రా మొత్తం కలిపి 71 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అదన కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఏ పిడి జయదేవ్ ఆర్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ఫిర్యాదులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి
### జిల్లా కలెక్టర్ కే ప్రతీక్ జైన్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు సుమారుగా 250 వరకు పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలపై, ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్ , వికలాంగుల శాఖ , జిల్లా పంచాయతి , మరియు ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వివిధ మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు.. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిజం సాగర్ ప్రధాన కాలువకు గండి....
## గాలిపూర్లో ఇండ్లలోకి వెళ్తున్న సాగర్ నీరు



అక్షర విజేత జుక్కల్ ఆర్ సి నియోజకవర్గం

సాగునీటి పారుదల శాఖ నిర్లక్ష్యంరాష్ట్రంలో కొన్ని శాఖలుగా మార్చి వారికి ఆయా భవనాలను కేటాయించారు. కిందిసయి సిబ్బంది నుంచి ఉన్నత స్థాయి అధికారుల వరకు నియమించారు. ఆ అధికారులు, క్రింది స్థాయి సిబ్బంది సమన్వయంతో ఆ శాఖను ఎక్కడ ప్రజలకు దూరం కాకుండా సేవలు అందించాల్సిన అవసరం ఉంది. దీంట్లో భాగంగా వ్యవసాయ రంగనికి సాగునీరు అందించడానికి సాగునీటి పారుదల శాఖ కేటాయించింది. ఆ శాఖకు జిల్లా ఎస్ సి, నుంచి ఏ ఈ వరకు బాధ్యతలు చేపట్టవలసి ఉంటుంది. చెరువులు, సాగునీటి వనరులు సంరక్షణ బాధ్యత వారిదే. కానీ సాగునీటిపారుదల శాఖలో ఉన్నత అధికారి మొదలుకొని కిందిస్థాయి సిబ్బంది వరకు నిర్లక్ష్యం చూపడం వల్ల ముఖ్యంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు వరప్రదాయని అయినా నిజాంసాగర్ ప్రధాన కాలువపై నిర్లక్ష్యం నీడలు అల్ముకున్నాయి. నిజాంసాగర్ ఆయకట్టు రైతులకు వరి నాట్లు వేసుకోవడానికి సోమవారం ఉదయం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంత్రావు చేతుల మీదిగా గేట్లు లేపి ప్రధాన కాలువకు ఎనిమిది వందల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. సాగర్ కాల్వ ఏ విధంగా ఉందో చూడకుండా నీటిని విడుదల చేశారు. నిజం సాగర్ ప్రధాన కాలువ గాలిపూరు వద్ద గండ్లు పడి సాగర్ నీరంతా ఇళ్లల్లోకి ప్రవేశించడంతో గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు. ఇటువంటి ఇక్కడ గండి పడక సాగునీటి పారుదల శాఖ అధికారులు వస్తే పనులు చేసి చేతులు దులుపుకన్నారు. దీని ఫలితం సోమవారం నీటి విడుదల సందర్భంగా గాలిపూరు వద్ద నిజాంసాగర్ కల్వకు గండ్లు పడి నీరంతా గ్రామంలోని ఇండ్లలోకి చేరుతుంది. ప్రధాన కాలువ పక్కనే గాలిపూర్ గ్రామం ఉండడం వల్ల, నిజం సాగర్ మొదటి ప్యాకేజీ పనులు 15 ఏళ ్లగా పూర్తి కాకపోవడంతో ఆ కాలువ ప

## పూర్వ వీఆర్వోల ను రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలి



అక్షర విజేత మరిపెడ:-

"తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికార వ్యవస్థ రద్దు చట్టం, 2020", ఆర్థిక శాఖ జీవో నెంబర్121, తేదీ 23.07.2022 ద్వారా పూర్వ వీఆర్వోలను రీడెప్లాయిమెంట్ పేరుతో లాటరీ విధానం లో ఏకపక్షంగా, నియంతృత్వంగా రెవెన్యూ శాఖ నుంచి తప్పించి, వేర్వేరు శాఖలకు బదిలీ చేయడంతో మా ఉద్యోగ జీవితాలు, హక్కులు కాలరాయబడిన విధానంపై మహబూబబాద్ జిల్లా కలెక్టరు ఎగ్జిక్యూటివ్ మెసేజ్ స్టేట్ అద్వైత్ కుమార్ కలెక్టరేటులో కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది.పూర్వ వీఆర్వోల సమస్యలపై సావధానంగా విన్న కలెక్టరు వాటిని తెలంగాణ ప్రభుత్వం దృష్టికి నివేదించి, పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వీఆర్వో ల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ యాకూబ్ అధ్యక్షులు షేక్ ఫరీద్ బాబా,జ్జిల్లా కార్యదర్శి రాజు, అల్లాభక్ష, సలహాదారులు బికారి, ప్రవీణ్, వెంకట్ వెం కన్న శ్రీనినివాస్ పి రమేష్ వెంకటరత్నం తోపాటు 176 మంది విఆర్ఓ లు కలిసి కలెక్టర్ కి మెమోరాండం సమర్పించగా మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.

## మహిళా బాధితులకు బతుకు పై భరోసా కల్పించే విధంగా తీసుకుంటున్న పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ



అక్షర విజేత సిద్దిపేట

ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మహిళా పోలీస్ స్టేషన్, భరోసా సెంటర్, స్నేహిత మహిళా కౌన్సిలింగ్ వచ్చిన మహిళ బాధితులకు మరియు నిరుద్యోగులైన మహిళలకు జీవితంపై భరోసా కల్పించే విధంగా నాబార్డ్, (ఆర్ ఎస్ ఈ టీ ఐ) ద్వారా ఉచితంగా టైలరింగ్, బ్యూటిషన్, కంప్యూటర్ ఆపరేటింగ్ ఉచిత శిక్షణ గురించి 28 మంది మహిళలకు కమిషనర్ కార్యాలయంలో అవగాహన కల్పించిన, శిక్షణ నేర్చుకోవడానికి ముందుకు వచ్చిన మహిళలకు త్వరలో శిక్షణ ఇప్పించడానికి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శిక్షణ సమయంలో భోజనం, మరియు వసతి సదుపాయం కల్పించడం జరుగుతుంది. శిక్షణ పూర్తయిన తరువాత షాప్స్ పెట్టుకోవడానికి ఆసక్తిగల మహిళలకు, యువతులకు యూనియన్ బ్యాంక్ ద్వారా రుణాలు ఇప్పించడం జరుగుతుంది. తెలిపినారు. ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి వెళ్లడము అంటేనే అభివృద్ధి అని. సెల్ఫ్ రెస్పెక్ట్ ఆత్మగౌరవము పెరుగుతుందన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత డ్రైవింగ్ స్కూల్ తో ఉపాధి పొందవచ్చని తెలిపారు. మహిళలు అన్నిటిలో ముందుండాలని అన్ని రంగాలలో రాణించాలని సూచించారు శిక్షణను క్రమం తప్పకుండా ప్రతిరోజు వచ్చి క్రమశిక్షణతో నేర్చుకోవాలని సూచించారు. మహిళలు ఎవరి కాళ్ళ మీద వారు నిలబడడానికి ఈ శిక్షణ బాగా దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, భరోసా సెంటర్ సిబ్బంది, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సిబ్బంది, బాధిత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నము శ్రీనివాస్ రెడ్డి ని ఇటీవలే జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ప్రతిక్ జైన్ సోమవారం జిల్లా కోర్టు సముదాయంలోని తన చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఉన్నారు.

## ప్రజా పాలన వెబ్ పోర్టల్ పున్హా ప్రారంభించారు

అక్షర విజేత సిద్దిపేట

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారంటీ పథకాలు లబ్దిపొందండి.ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న వాళ్ళు పూర్తి సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారంటీలలో లబ్ధి చేకూరని వాళ్ళు సిద్దిపేట మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన కేంద్రం లో మళ్లీ పూర్తి సమాచరం ఇచ్చి ప్రజాపాలన వెబ్ పోర్టల్ లో మీ పూర్తి సమాచారాన్ని పొందుపరిచి గ్యారెంటీ స్కీమ్ లో లబ్ది పొందగలరు అని బొమ్మల యాదగిరి అన్నారు

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పుస్తకాలు పంపిణీ.



అక్షర విజేత నసుర్లాబాద్

మండల పరిధిలో దుర్కి గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఏక రూపం దుస్తులకు పంపించేశారు . దుర్కి ప్రభుత్వ పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన పుస్తకాలు యూనిఫామ్ లను ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ దివిటి శ్రీనివాస్ యాదవ్ దుస్తువులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నాగరాజు గౌడ్ ఫ్రాక్స్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపీటీసీ కుమ్మరి నారాయణ ఉప సర్పంచ్ ఖదీర్, జింక సుభాష్, గొడుగు శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని కలిసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు...



అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:

ఎర్రవల్లి లోని ఫామ్ హౌస్ లో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,బి ఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపకులు, అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ని మర్యాద పూర్వకంగా కలిసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ %డ% భూపాలపల్లి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

## సమస్య పరిస్కారనికి ఎల్లప్పుడూ ముందుంటా, సంక్షేమ సంఘాలె కాలనీల అభివృద్ధికి వారధులు : ఎమ్మెల్యే



అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :- కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలో భాగ్య లక్ష్మి కాలనీ సంక్షేమ సంఘం నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి మరియు కాలని వాసులు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని తన నివాసం వద్ద కార్యాలయంలో కలిసిన సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలియచేసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ సంఘం సభ్యులందరు ఐకమత్యంగా ఉంటూ కాలని అభివృద్ధికి కృషి చేయాలని, ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు..ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె.రాములు యాదవ్, బుచ్చి రెడ్డి, నరేందర్ రెడ్డి, నాగి రెడ్డి, గంగాధర్, బాలాచారి, మహేష్, రఘు, రాజు, రంగా రావు, కుంటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

విజేత
మంగళవారం జూన్ 25,2024




SUBSCRIBE
ENABLE
NOTIFICATION



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అక్షర విజేత మందమర్రి
మందమర్రి పాత బస్టాండ్ ఏరియాలోని మేదరి వాడలో గల ప్రభుత్వ పాఠశాల(యూ.పి.యస్) 7వ తరగతి 1986-1987 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు . మేదరి వాడలో గల యుపిఎస్ స్కూల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మేము మందమర్రి లోని యుపిఎస్ పాఠశాలలో ఏడవ తరగతి పూర్తయిన తర్వాత మళ్లీ 37 సంవత్సరాల తరువాత ఈ విధంగా కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.మేము ఈ రోజు ఇంత గొప్ప స్థాయికి రావడానికి మా గురువులే కారణమని తల్లి, తండ్రి తరువాత ఎవరైనా గురువులను.
గౌరవించాలన్నారు.త్రిమూర్తులు అంటే తల్లి, తండ్రి, గురువు అన్నారు.మేము గురుదక్షణ కింద వారికి ఏమిచ్చినా కాని వారు రుణం తీర్చుకోలేమని తెలిపారు.అలాగే గురువులు మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత మళ్లీ విద్యార్థులందరినీ కలుసుకోవడం చాలా సంతోషకరం అన్నారు. ఉపాధ్యాయులకు విద్యార్థులు తమ కంటే ఉన్నత స్థాయికి ఎదిగితే దానికి మించిన గురుదక్షిణ లేదన్నారు. అనంతరం వారికి విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో యూపీఎస్ ప్రధానోపాధ్యాయుడు సతీశ్,పూర్వ ఉపాధ్యాయులు సూర్యనారాయణ, మహేందర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు లక్ష్మీనారాయణ, సామల అశోక్, గట్టు శ్రీనివాస్, మీసాల అప్పారావు,పంజాల ఈశ్వర్ దేవేంద్ర,వెంకటలక్ష్మి ఉమాదేవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్ లను తప్పనిసరిగా కండిషన్ లో ఉంచాలి.

**నిబంధనలు ఉల్లంఘించిన, నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల బస్సులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు మందమర్రి ఎస్ఐ రాజశేఖర్**



అక్షర విజేత మందమర్రి
రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఆదేశాల మేరకు మందమర్రి ఎస్ఐ ఎస్.రాజశేఖర్ ఈరోజు మందమర్రి పోలీస్ స్టేషన్ లో డ్రైవర్స్ కు అవగాహనా కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ . మాట్లాడుతూ...పిల్లలను తీసుకెళ్లే వెహికిల్స్ కు తప్పనిసరిగా కండిషన్ లో ఉంచుకోవాలని,ఫిట్నెస్, ఇన్సూరెన్స్, పర్మిట్, డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్, ఫయర్ సేఫ్టి కిట్, ఫస్ట్ ఎయిడ్ కిట్ అన్ని తప్పనిసరిగా ఉండాలని స్కూలు బస్సులను నడిపే డ్రైవర్ తప్పకుండా యూనిఫామ్ వేసుకోవాలి. ఇన్సూరెన్స్, పర్మిట్, అటెండర్ లేని బస్సులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎటువంటి అనుమతులు, పత్రాలు లేకుండా బస్సులను నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల బస్సులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలలకు విద్యార్థులను తరలించే బస్ లలో పరిమితికి మించి విద్యార్థులను తరలించకూడదని అటువంటి వాహనాలపై కఠినంగా వ్యవహరిస్తామని సూచించారు.



## ఇంటర్ సప్లిమెంటరీ లో 58.39 శాతం ఉత్తీర్ణత -ఇంటర్ విద్యాధికారి రవికుమార్



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : 2023-24 విద్యా సంవత్సరానికి గాను గత మే నెలలో నిర్వహించిన ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలలో మొదటి సంవత్సరం లో 58.39 శాతం విద్యార్థులు పాస్ కాగా బాలికలదే పై చేయిగా నిలిచిందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ టి. రవికుమార్ తెలియజేశారు.
సోమవారం విడుదలైన సప్లిమెంటరీ ఫలితాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు 58.39 శాతం ఉత్తీర్ణత కాగా రెండవ సంవత్సరం విద్యార్థులు 54.11 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం జనరల్ లో మొత్తం 10,270 మంది విద్యార్థులు హాజరుకాగా 5,997 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 58.39 శాతం పాస్ అయ్యారు. అలాగే రెండవ సంవత్సరంలో జనరల్ లో మొత్తం 6,074 మంది హాజరుకాగా 3,287 మంది పాసై 54.11 శాతం ఉత్తీర్ణులయ్యారు. అలాగే ఒకేషనల్ లో మొదటి సంవత్సరం మొత్తం 1,159 మంది విద్యార్థులు హాజరుకాగా 562 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 48.49 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే రెండవ సంవత్సరంలో 978 మంది విద్యార్థులు హాజరు కాక 441 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 45.09 శాతం ఉత్తీర్ణత సాధించారు. కాగా మొదటి సంవత్సరం జనరల్ లో బాలురు 5,232 మంది హాజరు కాగా 2,622 మంది ఉత్తీర్ణులై 50.11 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే బాలికలు5,038 మంది హాజరు కాగా 3,375 మంది పాసై 66.99 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే రెండవ సంవత్సరంలో జనరల్ బాలురు 3,524 మంది హాజరు కాగా 1,855 మంది పాసై 52.64 శాతం ఉత్తీర్ణత సాధించారు. కాగా బాలికలు 2,550 మంది హాజరు కాగా 1,432 మంది ఉత్తీర్ణులై 56.16 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే ఒకేషనల్ లో మొదటి సంవత్సరం బాలురు 882 మంది హాజరు కాగా 393 మంది పాసై 44.56 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 277 మంది హాజరు కాగా 169 మంది పాసై 61.01 ఉత్తీర్ణత శాతం సాధించారు. అలాగే ఒకేషనల్ రెండవ సంవత్సరంల బాలురు 806 మంది హాజరు కాగా 367 మంది ఉత్తీర్ణులై 45.53 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే బాలికలు 172 మంది హాజరు కాగా 74 మంది పాసై 43.02 శాతం ఉత్తీర్ణత సాధించారు.

## ప్రాణాలు తీసే విష వాయువుల ఆవాసంలో జగనన్న కాలనీల జననివాసం ప్రమాదం అని తెలిసినా ప్రజల ప్రాణాలతో చెలగాటం దేనికోసం



అక్షరవిజేత,శ్రీకాళహస్తి: అలుపు అదుపు లేకుండా నిరంతరం నిలువెత్తు విషాన్ని చిమ్మే ఈసీఎల్ కర్మాగారానికి కొన్ని అడుగుల దూరంలోనే సామాన్య ప్రజలకు నివాసాలుగా జగనన్న కాలనీలు ఏర్పాటుచేసిన ఎక్స్ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిపక్క ప్లాన్ తో ప్రణాళిక రచించి అధికారులను తన గుప్పెట్లో ఉంచుకొని ప్రభుత్వ అనాధీన భూములను తన అనుచరుల పేర్ల మీద అనుభవం రాసి ఆన్లైన్లో ఎక్కించి ప్రభుత్వా అనాధీనా భూములను మళ్లీ తిరిగి ప్రభుత్వానికి అమ్మి సొమ్ము చేసుకోవడం జగమెరిగిన సత్యం అయినప్పటికీ అధికారం అండతో ప్రశ్నించిన వారిపై దాడులు దౌర్జన్యాలు కేసులు బనాయిస్తూ వచ్చారని గ్రామస్తులు వాపోయారు ఒక వైపు విషాన్ని చిమ్మే ప్రాణాంతకమైన పొగ
మరోవైపు ఒకటి 132%ెజ% వాట్స్ రెండోది 220%ఖజ% వాట్స్ మూడోది ఫౌండేషన్ ప్రారంభ దశలో ఉన్న 220%ఖజ% వాట్స్ ఉన్నప్పటికీ అధికారులు కూడా కాలనీ నిర్మాణానికి అనువైన ప్రదేశంగా అప్రూవల్ ఇవ్వడం గత ఐదేళ్ల పాలనలో అధికారులు కూడా ప్రజల పట్ల ఏ విధంగా వ్యవహరించారో ఆలోచించదగ్గ విషయం
దీనికి అధికారులు ఏమి సమాధానం చెబుతారు వేచి చూడాల్సిందే
12000 పట్టాలు పంపిణీ సుమారు 5 వేల వరకు నాసిరకమైన నిర్మాణాలు పూర్తి
చిందేపల్లె జగనన్న కాలానికి సంబంధించి ఎక్స్ ఎమ్మెల్యే అతని అనుచరులు కలిసి 20 కోట్ల మేరకు అవినీతికి పాల్పడినట్టు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు సరైన పద్ధతిలో విచారణ చేపడితే నిజాలు వాటంతటవే బయట వస్తాయంటున్నా గ్రామస్తులు
సంబంధిత అధికారులు స్పందించి విచారణ జరిపి ప్రమాదకరమైన ప్రదేశంలో మంజూరు చేసిన పట్టాలను రద్దు చేస్తూ వాటి స్థానంలో సురక్షితమైన ప్రదేశంలో ప్రజలకు పట్టాలు కల్పించాలని కోరుకుంటున్న లబ్ధిదారులుగ్రామస్తులు




## శ్రీశైల మల్లన్న సన్నిధిలో తెలంగాణ డిప్యూటీ సీఎం



అక్షరవిజేత, శ్రీశైలం :
శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జున స్వామివారి దర్శనార్థం సోమవారం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం.మల్లు బట్టివిక్రమార్కు కుటుంబ సమేతంగా క్షేత్రాన్ని దర్శించారు. ఆలయ రాజగోపురం వద్ద డిప్యూటీ సీఎం దంపతులకు, ఈవో పెద్దిరాజు,అర్చకస్వాములు,వేదపండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవారికి అభిషేకం కుంకుమ అర్చనను నిర్వహించారు.

## సిద్దిపేట్ టు టౌన్ కానిస్టేబుల్ పి రవీందర్ సస్పెండ్

అక్షర విజేత సిద్దిపేట
అవినీతి ఆరోపణలు వచ్చిన సిద్దిపేట టూ టౌన్ కానిస్టేబుల్ పి. రవీందర్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్.పి. రవీందర్, టూ టౌన్ కానిస్టేబుల్ ఇసుక లారీలు, ట్రాక్టర్ల వద్ద డబ్బులు వసూలు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నాడని ఆరోపణలు రాగా విచారణ జరిపిన తదనంతరం పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్.సోమవారం రోజు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

## ఇంటర్ బెటర్మెంట్ పరీక్ష ఫలితాల్లో పాగి శశాంక్ ప్రతిభ




అక్షరవిజేత,మధిర
తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు సోమవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ బెటర్మెంట్, సప్లమెంటరీ పరీక్షా ఫలితాల్లో సీనియర్ పాత్రికేయులు పాగి బాలస్వామి కుమారుడు పాగి శశాంక్ 467 మార్కులతో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించారు. శశాంక్ ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ పూర్తి చేశారు. ఫస్టు ఇయర్ ఎంపీసీ విభాగంలో శశాంక్ 470 మార్కులకి 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం పొందారు. తొలిసారి వెలువడిన పరీక్షా ఫలితాల్లో 466 మార్కులు సాధించగా బెటర్మెంట్లో మరో మార్కు సాధించారు. రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం సాధించిన శశాంక్ ను పట్టణంలో పలువురు ప్రముఖులు అభినందించారు.

## రామాయంపేట మున్సిపల్ సర్వసభ్య సమావేశం



అక్షర విజేత.రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపల్ సర్వసభ్య సమావేశం చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ అధికారులు కౌన్సిలర్లు హాజరయ్యారు. మున్సిపాలిటీలో నెలకున్న సమస్యలను ఈ సమావేశంలో చర్చించారు 15 వ ఫైనాన్స్ నిధుల ద్వారా ప్రతి వార్డులో 10 లక్షల రూపాయల అభివృద్ధి పనులు నిర్వహించనున్నట్లు తెలిపారు అత్యవసర పనుల నిమిత్తం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో దోమల మందు పిచికారి చేయాలని, ఈ సమావేశంలో చర్చించినట్లు కమిషనర్ దేవేందర్ తెలిపారు

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
మంగళవారం జూన్ 25,2024
హైదరాబాద్

## నిండు ప్రాణాలు కాపాడిన రామారెడ్డి ఎంపీపీ సదాశివనగర్ ,మాజి జడ్పీటీసీ..



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో

కామారెడ్డి జిల్లా. భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన ఎల్లవ్వ అనే మహిళ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా వైద్యులు ఏ నెగటివ్ రక్తం కావాలని సూచించారు.వారు వెంటనే వారి బంధువులు మిత్రులని రక్తం కావాలని ప్రయత్నం చేశారు. చాలా చోట్ల వెతికిన ఆ రక్తం దొరకలేదు.రక్తం లేక రోగి ప్రాణాలమీదికి వస్తుంది.. అనోటా ఇనోటా ఎల్లవేళలా నిరంతరం ఆదుకునే రామారెడ్డి ఎంపీపీ దశరథ రెడ్డి, సదాశివ నగర్ మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు గార్లను వారి బంధుమిత్రులు ఫోన్ లో వారి ఆవేదన తెలిపారు.ఆ ఇద్దరు దయార్ద హృదయలు తక్షణమే గొల్లపల్లి గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు మల్లేష్ కి ఈ విషయం వివరించారు.వెంటనే స్పందించిన మల్లేష్ తమ గ్రామానికి చెందిన యువకుడు రక్తం ఇవ్వడానికి ముందుకు వచ్చాడని సమాచారం అందించాడు.వెంటనే జోగు నవీన్ అనే యువకుని కామారెడ్డికి పిలిపించి రక్తం ఇప్పించి రోగి ప్రాణాలు కాపాడినరు. దీంతో ఆ కుటుంబ సభ్యులు ఎంపీపీ మాజీ జెడ్పిటిసి గొల్లపల్లి గ్రామ అధ్యక్షులకు రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు సమయానికి వచ్చి రక్తం ఇచ్చిన నవీన్ ను ప్రజా ప్రతినిధులు అభినందించారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పోతుల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం




అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వేల్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, వరంగల్ డిక్లరేషన్ లో, గత ఎన్నికల హామీలో భాగంగా, ఎం.పీ. రాహుల్ గాంధీ, ఇచ్చిన మాట ప్రకారం, మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి క్యాబినెట్ సమావేశాన్ని ఏర్పరిచి, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈరోజు వేల్పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ గతం లో బిఆర్ఎస్ పార్టీ రైతులకు రుణమాఫీ చేస్తాం అని మాటచెప్పి రైతులను మోసం చేసింది అని ఆరోపించారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు రుణమాఫీ చేస్తుంది, ఇది కాంగ్రెస్ పార్టీ మార్పు అంటే హస్తం రైతుల నేస్తం ,జై కాంగ్రెస్, జై సీ.ఎం. రేవంత్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా జనరల్ సెక్రటరీ దామోదర్ గౌడ్, గ్రామ అధ్యక్షులు మల్లేష్, సహకార డైరెక్ట్ రాజేందర్, నరేంద్ర, రమణ, టాక్కరి గంగాధర్, స్వరూప ఇంద్ర గౌడ్, వైపీ ప్రవీణ్, వినోద్, బద్దం గంగారాం, ఆర్మూర్ మోహన్,గోరె బాయ్, డీసీఎం లింగన్న, సాబీర్, రాజు, సాగర్ కిషన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## పాఠశాలల్లో విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులను కల్పించాలి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

పాఠశాలల్లో విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులను కల్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తెలిపారు.సోమవారం అమ్మ ఆదర్శ పాఠశాలలపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు, ఇంజనీరింగ్ అధికారులతో జూమ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఆ పాఠశాలలో చేపట్టిన పనులు అన్నా నేతతో కూడుకొని ఉండాలన్నారు. ప్రత్యేక ప్రాధాన్యతగా ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అనుగుణంగా 20 మంది విద్యార్థులకు ఒక టాయిలెట్ చొప్పున ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. టాయిలెట్లకు నిరంతరం నీరు అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల వివరాలను బ్లాక్ వారిగా, తరగతి వారిగా నంబర్లతో కూడుకున్న ఫోటోలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులైన త్రాగు నీరు, ట్యూబ్ లైట్స్ , ఫ్యాన్లు కచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వర్షాలు కురిసే క్రమంలో పాఠశాల భవనాల పైన నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ చెత్తా చెదారాన్ని తొలగించేందుకు వీలుగా నిచ్చెనలు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పాఠశాలను సందర్శించి పాఠశాలల తీరుతెన్నులను గమనించి కావలసిన పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో చేపట్టిన పనులను పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.పిల్లల కోసం పని చేస్తున్న క్రమంలో మనకు వచ్చిన మంచి అవకాశాన్ని గర్వమైన అనుభూతిని పొందాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రతి శుక్రవారం పాఠశాలపై సమీక్ష నిర్వహిస్తానని, అధికారులు పాఠశాలల పూర్తి సమాచారంతో సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు ఆంగ్లమాధ్యంలో పరీక్షలు రాయనున్నట్లు దీనికి అనుగుణంగా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించి విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదునిస్తూ జిల్లాలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, ప్రత్యేక అధికారులు ఆర్ అండ్ బి ఆర్ అండ్ బి ఇఇ లాల్ సింగ్, పంచాయతీరాజ్ ఉమేష్, మండల ప్రత్యేక అధికారులు రామ్ రెడ్డి, దీపా రెడ్డి, మల్లేశం, బాబు మోజెస్, జ్ఞానేశ్వర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నిండు ప్రాణాలు కాపాడిన రామారెడ్డి ఎంపీపీ సదాశివనగర్ ,మాజి జడ్పీటీసీ..

అక్షర విజేత కామారెడ్డి బ్యూరో

కామారెడ్డి జిల్లా. భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన ఎల్లవ్వ అనే మహిళ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా వైద్యులు ఏ నెగటివ్ రక్తం కావాలని సూచించారు.వారు వెంటనే వారి బంధువులు మిత్రులని రక్తం కావాలని ప్రయత్నం చేశారు. చాలా చోట్ల వెతికిన ఆ రక్తం దొరకలేదు.రక్తం లేక రోగి ప్రాణాలమీదికి వస్తుంది.. అనోటా ఇనోటా ఎల్లవేళలా నిరంతరం ఆదుకునే రామారెడ్డి ఎంపీపీ దశరథ రెడ్డి, సదాశివ నగర్ మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు గార్లను వారి బంధుమిత్రులు ఫోన్ లో వారి ఆవేదన తెలిపారు.ఆ ఇద్దరు దయార్ద హృదయలు తక్షణమే గొల్లపల్లి గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు మల్లేష్ కి ఈ విషయం వివరించారు.వెంటనే స్పందించిన మల్లేష్ తమ గ్రామానికి చెందిన యువకుడు రక్తం ఇవ్వడానికి ముందుకు వచ్చాడని సమాచారం అందించాడు.వెంటనే జోగు నవీన్ అనే యువకుని కామారెడ్డికి పిలిపించి రక్తం ఇప్పించి రోగి ప్రాణాలు కాపాడినరు. దీంతో ఆ కుటుంబ సభ్యులు ఎంపీపీ మాజీ జెడ్పిటిసి గొల్లపల్లి గ్రామ అధ్యక్షులకు రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు సమయానికి వచ్చి రక్తం ఇచ్చిన నవీన్ ను ప్రజా ప్రతినిధులు అభినందించారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పోతుల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలి



అక్షర విజేత, మోర్తాడ్ : ఉద్యమకారులను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు పేర్కొన్నారు. బాల్కొండ మండల కేంద్రమైన మోర్తాడ్ లోగల అమరవీరుల స్థూపం వద్ద మోర్తాడ్ మండల తెలంగాణ ఉద్యమకారులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 సంవత్సరాలు పోరాటం, నిరంతరం ఉద్యమాలు కొనసాగించడం జరిగిందని, మా కుటుంబాలు చిన్న భిన్నమయ్యని వారు కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనఉద్యమంలో మండల జేఏసీ అధ్యక్షులుగా, పిఆర్టియు జిల్లా నాయకులు, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో మోర్తాడ్ మండల తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ గా ఉద్యమించారు. కేసులు నమోదు కానీ వారు సైతం ఎంతోమంది ఉద్యమకారులు ఉన్నారని, వారిని సైతం గుర్తించి ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు కోరారు. గత ప్రభుత్వం తెలంగాణ నిజమైన ఉద్యమకారులను పట్టించుకోలేదన్నారు. పోలీస్ కేసులు నమోదు కాని వారిని సైతం జేఏసీ చైర్మన్ లను అడిగి తెలుసుకుని ప్రభుత్వం నివేదికను రూపొందించి నిరంతరం ఉద్యమించిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులకు ప్రస్తుత కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు యమ నరసయ్య, దశరథ్, బాబురావు, ఎం.గంగాధర్, మల్లూరి రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 164 ఫిర్యాదులు





అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 164 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరందు, డీఆర్డీఓ సాయాగౌడ్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### అజ్మీరా రాంజీ మృతి పట్ల సంతాపం...

నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు అజ్మీరా రాంజీ అకాల మరణం చెందడం పట్ల టీఎన్జీఓ ల సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం సంతాపం వ్యక్తం చేసింది. ఆయన మృతికి సంతాపం తెలుపుతూ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని కాన్ఫరెన్స్ హాల్ లో అజ్మీరా రాంజీ చిత్రపటానికి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, టీఎన్జీఓ ల సంఘం జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అజ్మీరా రాంజీ అందించిన సేవలను కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.

## వీణాదరి పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం



అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి మండల కేంద్రం లోని వీణాధరి పాఠశాలలో ఆదివారం రోజున జరిగిన 1995-96 బ్యాచ్ పదోతరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం అలరించింది. పూర్వ ఉపాధ్యయులైనటువంటి గోవులకుండ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే భవిష్యత్ కు పునాదులు పడతయాన్నారు. ఇన్నాళ్ళ తరువాత అందరం ఒక్క చోట కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉన్నదన్నారు. ఈ కార్యక్రమ నిర్వహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులు యాంసాని రవీందర్ యాదవ్, శ్రీధర్ రెడ్డి, జయసింగ్, లక్మి రాజం, ప్రభాకర్, అయోధ్య%శీ%,వసంత, శారద లను ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీధర్, రాజశేఖర్, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి, విజయ్, నవీన్ కుమార్, సుగుణాకర్ రాజు, కమలాకర్ రెడ్డి, జయాకర్, మునిందర్, రమణారెడ్డి, సుష్మా,అర్చన, సంధ్య తదితరులు పాల్గొన్నారు.






# పట్టణ ప్రాంత మౌలిక వసతులపై ప్రజాప్రభుత్వం ప్రత్యేక దృష్టి: ప్రత్తిపాటి



అక్షర విజేత చిలకలూరిపేట
అయిదేళ్లుగా రాష్ట్రంలో పూర్తిగా నిరాదరణకు గురైన పట్టణప్రాంత మౌలిక వసతుల కల్పనపై ప్రజాప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు మాజీమంత్రి, అధికార తెలుగుదేశం పార్టీ చిలకలూ రి పేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు. తాగునీరు నుంచి రహదారులు, గృహనిర్మాణం వరకు అన్ని విషయాల్లో ఇకపై ప్రజలు స్పష్టమైన మార్పులు చూస్తారన్నారు. మరీముఖ్యంగా తాగునీటి వ్యవస్థను పూర్తిస్థాయిలో మెరుగుపరిచి, ప్రజారోగ్యాని భరోసా అందిస్తామని స్పష్టం చేశారాయన. సోమవారం ప్రత్తిపాటి పుల్లారావును చిలకలూరిపేట పట్టణం శివప్రియ నగర్ వాసులు కలిశారు. గణపవరం వెళ్లే మార్గంలో ఉన్న శివప్రియ నగర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాని విన్నవించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, రహదారులు ఏర్పాటు చేయాలని ప్రత్తిపాటి దృష్టికి తీసుకొచ్చారు. మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఇక్కట్లు పడుతున్నామని తెలిపారు. త్వరలోనే మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. గడిచిన అయిదేళ్లుగా నిధుల కేటాయింపులో వైకాపా ప్రభుత్వం, నేతల అలసత్వం కారణంగానే పట్టణాల్లో సమస్యలు మేట వేశాయని ఆవేదన వ్యక్తం చేశారు ప్రత్తిపాటి. వచ్చిన అరకొర నిధులూ దారిమళ్లించడం, వారి కమీషన్ల కక్కుర్తికే సరిపోవడం వల్ల ప్రజల సమ స్యలు తీర్చే నాథుడే లేకపోయారన్నారు. ఇకపై అలాంటి పరిస్థితి ఉండదని, గ్రామీణ, పట్టణ ప్రాంత స్థానిక సంస్థల నిధులన్నీ అక్కడి అవసరాలకే ప్రజాప్రభుత్వం ఖర్చు చేస్తుందని, ఆగి పోయిన అభివృద్ధి పనులన్నీ తిరిగి పట్టాలెక్కుతాయని హామీ ఇచ్చారు.

# గ్రాడ్యుయేషన్ 'డే' వేడుకలు




అక్షర విజేత,ప్యాపిలి:
మండల పరిధిలోని హుసేనాపురం సెక్టర్ ఏనుగుమర్రి అంగన్వాడి కేంద్రం నందు సోమవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ శంషాద్ బేగం అధ్యక్షత వహించారు. ఆటల పాటల కోసం అంగన్వాడి కి పోదాం అంటూ అంగన్వాడి చిన్నపిల్లలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడి పరిధిలోని ఐదు సంవత్సరాల నిండిన పిల్లలను స్కూల్ కి పంపించడానికి వీడ్కోలు పలుకుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీకి స్వాగతిస్తూ, ఈ గ్రాడ్యుయేషన్ డే, అంగన్వాడీ బాట కార్యక్రమలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పార్వతి, హెచ్ఎం శేక్షావలి, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ శోభారాణి, సుగుణ, శకుంతల, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంప్లిమెంట్ ఫలితాల్లోను ప్రతిభ చాటిన అర్వపల్లి యువ నాగశ్రీ



అక్షర విజేత ఖమ్మం
అర్వపల్లి యువ నాగశ్రీ మాంటిసోర్రి పాఠశాల లో 10 వ తరగతి లో 9.6 శాతంతో ప్రధమ శ్రేణి లో ప్రతిభను చాటి ఖమ్మం జిల్లా హెడ్ కోర్టర్ లో ఎస్ ఆర్ కాలేజీ లో మొదటి సంవత్సరం ఇంటర్ లో జాయిన్ అయ్యి రిజల్ట్స్ పాలితల్లో448 మార్కులు వొచ్చాయ్
తన కు వొచ్చి న మార్కుల పై సంతృప్తి చెందక ఇంప్లీమెన్ రాసి 470/462 సాధించటం తో కళాశాల యాగమాన్యం మరియు సిబ్బంది మరియు స్నేహితులు కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు

# కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష సెంటర్లను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్





అక్షర విజేత సిద్దిపేట
జిల్లాలో టీజీపీఎస్సీ హాస్టల్ వెల్ఫేర్ పరీక్ష సెంటర్ క్షేత్రస్థాయిలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని ఉదయం సెషన్ లో వెరిటస్ ఆండ్ విర్టస్ ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సెంటర్, మధ్యాహ్నం సెషన్ లో ఇందూరు కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష సెంటర్లను పరిశీలించారు. సెంటర్లలో సూపర్ వైజర్ రూం సిసి కెమెరా ఫూటేజ్ టివి పరిశీలించారు. అభ్యర్థుల హజరు శాతం వివరాలు అడిగారు. పరీక్ష కేంద్రం చుట్టూ 144 సెక్షన్ నమోదు చేయాలని పోలీసు అధికారులకు ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా చూడాలని ఫ్లయింగ్ స్కార్డ్డు అధికారులకు తెలిపారు.
జిల్లాలో రెండు సెషన్లలో రెండు సెంటర్లు రోజు పరీక్ష కి అలర్ట్ అయున అభ్యర్థులు 510 మందికి గాను 378 హాజరైయ్యారు, 132 గైర్హాజరయ్యారని ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం సెషన్ లో పరీక్ష 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఉంటుందని ఉదయం 8:30 గంటల నుండి 9:30 గంటల వరకు మాత్రమే పరీక్ష కేంద్రం గేట్ నుండి అభ్యర్థులను లోపలికి అనుమతిస్తారని, మధ్యాహ్నం సెక్షన్ ఎగ్జామ్ 2:30 గంటలనుండి నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని అభ్యర్థులను మధ్యాహ్నం 1 నుండి 2 గంటల వరకు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని తెలిపారు. అభ్యర్థుల తమ వెంట ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదని అదేవిధంగా మెహేంది, ఇంక్, టాటూస్ లాంటివి వేసుకోవద్దని తెలిపారు. పరీక్షలో స్క్రైబ్స్ సహాయం తీసుకునే దివ్యాంగ అభ్యర్థులు తమ వెంట సదరం సర్టిఫికెట్ / అపెండెక్స్ నీ పరీక్ష కేంద్రం చీఫ్ సూపర్డెంట్ కు పరీక్ష రోజు అందజేయాలని ఆ ప్రకటన లో తెలిపారు

# "మహేశ్వరం మోడల్ స్కూల్లో వ్యక్తిత్వ వికాసంపై అవగాహనా కార్యక్రమం"





అక్షర విజేత మహేశ్వరం
ఇన్స్పైర్ అండ్ ఇగ్నైయిట్ ఫౌండేషన్" వారి ఆధ్వర్యంలో కెఎల్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, సార్ సౌజన్యంతో మరియు ఆర్థిక సహకారంతో మోడల్ స్కూల్లో 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సుమారు 400 మంది విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం,శాస్త్రీయ పరమైన ఆలోచన,కమ్యూనికేషన్స్ స్కిల్స్,దేశభక్తి,పెద్దలను, తల్లితండ్రులను మరియు ఉపాధ్యాయులను గౌరవించడం లాంటి నైతిక విలువలను బోధించి అదేవిధంగా విద్యార్థుల్లో వున్న ఆత్మన్యూనత భావాన్ని పోగొట్టే విధంగా చక్కని సందేశాన్నిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఆద్యంతం పిల్లలను ఉత్తేజపరుస్తూ వారికి అర్థం అయ్యేరీతిలో ఉపన్యాసాలు ఇచ్చిన మోటివేషన్ స్పీకర్స్ రంజిత్ సార్, సుధాకర్ సార్ అండ్ శ్రీరామ్ సార్ వాళ్ళను ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు సత్కరించి సన్మానించారు.మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ధనుంజయ్ ధనంజయ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ఇంత చక్కటి కార్యక్రమాలను మహేశ్వరం నియోజకవర్గం వ్యాప్తంగా మరియు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలనే ఆలోచనతో పాటు ఆర్థిక సహాయం చేస్తున్న కేఎల్ఆర్ గారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రిన్సిపాల్ గారు వారి సేవలను కొనియాడారు. విద్యార్థులు వ్యక్తిగతంగా అభివృద్ధి చెందడంతో పాటు శాస్త్రీయమైన ఆలోచన ధోరణి కలిగి వుంటేనే ప్రస్తుతం సమాజంలో ఉద్యోగాలు,హోదా మరియు మంచి గుర్తింపు వస్తుందని వీటిని పెంచుకునే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ పోటీ సమాజంలో క్రమశిక్షణ,జ్ఞానం మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ ఉంటేనే మనం అభివృద్ధి చెందగలం కాబట్టి విద్యార్థులందరూ తప్పకుండా తల్లిదండ్రులు మరియు గురువులు చెప్పినటువంటి విషయాలను నేర్చుకుంటూ ఉన్నత మైనటువంటి చదువులు చదివి తల్లిదండ్రులకు, గురువులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు

# విద్యార్థిని చదివించడానికి ముందుకు వచ్చిన విద్య ఫౌండేషన్



అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి మండల కేంద్రంలోని ఒకటో వార్డులో నివసిస్తున్న బీన వేణి అంజి అనే వ్యక్తి మూడు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు అంజి యొక్క చిన్న కూతురు అవనిత అనే ఐదు సంవత్సరాల అమ్మాయి ఇప్పుడు తల్లి నానమ్మ దగ్గర ఉంటుంది తన మనవరాలు గురించి విద్యా ఫౌండేషన్ వారిని చదువు కొరకై సంప్రదించారు విద్య ఫౌండేషన్ వారు అన్ని వివరాలు తెలుసుకొని అమ్మాయి చదువు పూర్తయ్యేంతవరకు చదివించేందుకు ముందుకు వచ్చారు అమ్మాయికి భవిష్యత్తులో ఎలాంటి చదువు చదువుకుంటాను అన్నా కూడా దాతల సహకారంతో చదివిస్తామని అన్నారు ఇప్పటికే ముగ్గురిని ఇలా దత్తత తీసుకొని చదివిస్తున్నామని ఈ అమ్మాయితో నలుగురికి ఆపన్న హస్తం అందించినట్టు అవుతుందని ఫౌండేషన్ చైర్మన్ పచునూరి తిరుపతి తెలిపారు ఈ కార్యక్రమంలో కటకం నారాయణ బొద్దుల వెంకటేశం దాసరి మునీందర్ వల్లాల జగన్ మహేష్ ని మల్లేశం పైడా మహేష్ కొంజర్ల రవి కొత్త శ్రీధర్లు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రెండు లక్షల రుణమాఫీ చేయడం, ఆమోదం తెలపడం, అమలు చేయడం పట్ల కమ్మర్పల్లి మండల, గ్రామ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు సీ.ఎం .రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్మర్పల్లి మండల, గ్రామ, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లోమేనిఫెస్టి లో మాట ఇచ్చిన ప్రకారం వరంగల్ డెక్లరేషన్ లో 2 లక్షలు రుణ మాఫీ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. దానికి క్యాబినెట్ చర్చించి ఆగస్టు 15తారీకు లోపు ఏక కాలం లో మాఫీ చేస్తామని క్యాబినెట్ తీర్మానం చేసినందు కు కాంగ్రెస్ పార్టీ కి రుణపడి ఉంటామని అన్నారు. మండలం లోని రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులకు రుణమాఫీ చేయడంపట్ల టపాసులు కాల్చి, సీట్లు పంచిపెట్టుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుంకేట రవి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగేలా ప్రవీణ్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోనగిరి భాస్కర్, తిప్పిరెడ్డి శ్రీనివాస్, పాలేపు నర్సయ్య, గోపీడీ లింగారెడ్డి, తక్కురి దేవేందర్, సుంకేట భూచ్చన్న అల్లాకొండ రాజేష్ , సింగిరెడ్డి శేఖర్, కొమ్ముల రాజేందర్ ,వెముల గంగారెడ్డి, జైడి శ్రీనివాస్, కుందేటి శ్రీనివాస్, సుంకేట శ్రీనివాస్, భూచ్చి మల్లయ్య, ప్రసాద్, సంజీవ్, రవీందర్, సృజన్, అనిల్, గంగారెడ్డి, భూమారెడ్డి, నర్సయ్య, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

విజేత
మంగళవారం జూన్ 25,2024

# అన్నదాన కార్యక్రమ నిర్వహణ




అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మోర్తాడ్ గ్రామవృద్ధి కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్ తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జీ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ఇకనుండి తన పుట్టినరోజున పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తానని తెలిపారు. అంతేగాకుండా ఇటు కాంగ్రెస్ నాయకుడిగా, మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధి తో పాటు, పైరవులకు, విత్తనాలకు పోకుండా అన్ని వర్గాల ప్రజలకు సునీల్ కుమార్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు కృషి చేస్తానన్నారు. ముందుగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సతి సమేతంగా వెళ్లి శ్రీస్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించి మీసేవ కార్యక్రమాన్ని మొదలు చేసినట్లు ఆయన ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని రహత్ నగర్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల, రైతుల, ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసినందుకు రహత్ నగర్ గ్రామంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఇంచార్జి సేవలాల్ నాయక్, అధ్యక్షులు మదన్ నాయక్, మహిళా అధ్యక్షురాలు సుమ, దివ్య శోభన్ నాయక్, వెంకటేష్, మోహన్ నాయక్, రవి నాయక్ రాజేందర్ నాయక్, రాములు నాయక్, యూత్ అధ్యక్షుడు రబ్బీలాల్, రవి ప్రకాష్, రాంసింగ్ నాయక్, నారాయణ, రాజు నాయక్, మూడు రామల నాయక్, దేవుళ్ళ నాయక్, రెడ్డి నాయక్, చెరుకు రాజు, విజయ్ నాయక్ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# ఎల్ఓసి అందజేత



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండలంలోని సావెల్ గ్రామానికి చెందిన సుగుణ అనే మహిళ అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో, కుటుంబ సభ్యులు హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స నిమిత్తం అవసరమైన ఆర్థిక స్థోమత లేకపోవడం వల్ల, నిరుపేద కుటుంబం కావడంతో, సావెల్ గ్రామానికి చెందిన అనారోగ్యానికి గురై నిమ్స్ ఆసుపత్రిలో సుగుణ చికిత్స పొందుతున్న, కుటుంబ సభ్యులు మోర్తాడ్ లోని ప్రజానీలయ భవనంలో ప్రజా సేవకులు, బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డిని సందర్శించి తమ గోడును వెళ్ళబోసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సావెల్ గ్రామానికి చెందిన సుగుణ బాధిత కుటుంబ సభ్యులు ఎల్ఓసి అందజేసిన బాల్కొండ ఇంచార్జీ కాంగ్రెస్ నాయకులు, ప్రజా సేవకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి కి, సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు పాదాభివందనాలు తెలియజేశారు.

# బండరాయి వాగు మత్తడి నీళ్లలో పడి మృతి చెందిన రైతు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని పడగల్ గ్రామానికి చెందిన గాయిదాపల్లి రమేష్ (55) అనే రైతు సోమవారం కారుతో పాటు మత్తడిలో పడి మృతి చెందారు. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పడిగల్ గ్రామానికి చెందిన గాయిద రమేష్ అనే రైతు కారులో పడిగల్ నుండి పోచంపల్లి శివారులో గల తన పొలం పంట వద్దకు వచ్చి కట్టపై కారును నిలిపారు. పంట సాగు చేసేందుకై, పంట సాగునీటికై దగ్గరలో ఉన్న బండ రాయి వాగు మత్తడిలో కరెంటు మోటార్ ను దించారు. అనంతరం కారులో తిరిగి వచ్చేందుకు కారును రివర్స్ చేస్తుండగా అదుపుతప్పి బండ రాయి వాగు మత్తడిలో నీళ్లల్లో పడి కారు మునిగిపోయింది. అక్కడ ఉన్న కొందరు స్థానిక రైతులు ఇది గమనించి వెంటనే 100 డయల్ కు పోలీసులకు ఫోన్ చేశారు. వెంటనే వేల్పూర్ పోలీస్ శాఖ సిబ్బంది, ఫైర్ స్టేషన్ వాహనంతో పాటు సంఘటన స్థలానికి పోలీస్, ఫైర్ శాఖ అధికారులు చేరుకున్నారు. పోలీస్, ఫైర్ శాఖ అధికారులతో పాటు చేపలు పట్టే వ్యక్తులను అశోక్, ఠాకూర్, కిషన్ లను సైతం పిలిపించి కారును బయటకు వెలికి తీశారు. కారులో అధికారులు చూడగా గాయిదా రమేష్ మృతి చెంది ఉన్నాడు. ఈ విషయం గమనించిన వేల్పూర్ పోలీసులు మృతి చెందిన వ్యక్తి భార్య యమునా ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.



# రైతు పక్షపతి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### రెండు లక్షల రుణమాఫీ హామీ
### ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



అక్షరవిజేత,చారకొండ: తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రైతులకు 2లక్షల రూపాయలు ఋణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన సందర్భంగా సోమవారం గోకారం గ్రామంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల అభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి కొండల్ మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట తప్పకుండా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వరుసగా అమలుపరుస్తూ మన ముఖ్యమంత్రి కి రైతుల కష్టాలు,రైతుల బాధలు తెలుసు అందుకే ముఖ్యమంత్రి రైతు పక్షపాతిని అన్నారు.రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో ఆగస్టు 15 లోపు మాఫీ చేస్తానని రైతులకు హామీ ఇచ్చిన సందర్భంగా పాలాభిషేకంచేయడంజరిగింది. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మాధవి భాస్కర్ రెడ్డి,మాజీఎంపిటిసి లక్ష్మమ్మ రాములు,గ్రామ కమిటీ నాయకులు నాగేష్,దేవయ్య,సైదులు, వెంకయ్య బుజంగం,గుండాలు,గిర్ని సతయ్య,కిష్టయ్య, గుండురువెంకటయ్య,మల్లయ్య,లక్ష్మారెడ్డి,తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు

# ఐ సి డి ఎస్ లో శిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వేలేటి రాధాకృష్ణ



అక్షర విజేత సిద్దిపేట
జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఐ సి డి ఎస్ లో జరుగుచున్న శిక్షణ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వేలేటి రాధాకృష్ణ మాట్లాడుతూ చిన్న పిల్లలకు మనసుకు అర్థమయ్యే విధంగా అంగన్వాడి టీచర్లు బోధించాలని అలాగే వారికి అర్థమవుతుందా లేదా అన్న విధానం పై ఆగ్రహం వ్యక్తం చేయకుండా సులువైన పద్ధతిలో వివరించాలని మరియు ముఖ్యంగా పిల్లలు ఆహారం తీసుకున్న విధానంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మరియు వారి తల్లిదండ్రులు మన పై ఎన్నో ఆశలు పెట్టుకొని మన దగ్గరికి పంపుతున్నారు వారికి మనసుకు తగ్గట్టు అర్థమయ్యేలా బోధించాలన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ సిద్దిపేట జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికార అధికారి శారద మరియు సిద్దిపేట ఐసిడిఎస్ అధికారి పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు





అక్షర విజేత సిద్దిపేట
రెండవ రోజు జరిగినటువంటి ఈ స్థాయి సంఘ సమావేశాలలో 1వ స్థాయి సంఘం ఆర్థిక మరియు ప్రణాళికలు 7వ స్థాయి సంఘం పనులు 5వ స్త్రీ శిశు సంక్షేమ 6వ సాంఘిక సంక్షేమం అంశాలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది స్త్రీ శిశు సంక్షేమ శాఖలో ఉన్నటువంటి ఖాళీలను ఎంపిక చేసి పూర్తి చేయాలని జిల్లా జెడ్పీ ఛైర్ పర్సన్ వెలేటి రోజా రాధాకృష్ణ శర్మ అన్నాను.మహిళా భవనం లో కావాల్సినటువంటి ఫర్నిచర్ ను తెప్పించుకొని పూర్తిస్థాయిలో స్టాఫ్ అందర్నీ నియమించాలని
నిరుపయోగంగా ఉండకుండా మహిళలందరికి అందుబాటులోకి తేవాలన్నారు మహిళలో నాణ్యత ప్రమాణాలను వెలికి తీసి ఆర్థికంగా బలోపేతమయ్యే విధంగా కృషి చేయాలని వారు కోరారు.జిల్లాలో ఉన్నటువంటి అన్ని సోషల్ వెల్ఫేర్ స్కూల్లల్లో కావాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆమె సంబంధిత అధికారులకు ఆదేశించారు.ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలలు చదివేటువంటి విద్యార్థులకు పుస్తకాలు యూనిఫామ్స్ జిల్లాలో ఉన్నటువంటి అందరూ విద్యార్థులకు అందించడం పట్ల జడ్పీ చైర్ పర్సన్ సంబంధిత అధికారిని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల్లో విద్యా ప్రమాణాల స్థాయి పెంచాలని ఉద్దేశంతో నిర్వహిస్తున్న ప్రభుత్వ రంగ అన్ని రకాల పాఠశాలల్లో పదికి పది శాతం ఉత్తీర్ణత గతంలో కంటే అధికమంది విద్యార్థులు పొందడం జరిగిందని ఇందుకోసం కృషి చేసినటువంటి పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తల్లిదండ్రుల ప్రోత్సాహాన్ని సైతం కొనియాడారు
రోడ్ల నిర్మాణంలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలందరికీ రవాణా సౌకర్యాలు అందే విధంగా కృషి చేయాలని జెడ్పి చైర్పర్సన్ సూచించారు.మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైనటువంటి త్రాగునీరు అందే విధంగా పాఠశాలలకు అంగన్వాడీలకు ప్రభుత్వ రంగ సంస్థలకు ఎలాంటి అంతరాయం లేకుండా నీరు అందించాలని అందుకోసం తగిన చర్యలు చేపట్టాలని ఆమె కోరారు.విద్యుత్ సరఫరాల్లో ఎలాంటి అంతరాయం ఇబ్బందులు ఎదుర్కాకుండా విద్యుత్ సరఫరా చేయాలని సంబంధిత విద్యుత్ అధికారికి ఆమె సూచించారు. జిల్లాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించుకున్నటువంటి రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ అన్నపూర్ణ రిజర్వాయర్ ల ద్వారా రైతుల పంట పొలాలకు సాగు నీటిని సరఫరా చేయాలని ఇందుకోసం డ్యాముల్లో ఎప్పటికప్పుడు నీళ్లు నిలువ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో జిల్లాలో జరుగుతున్నటువంటి పనులు వేగవంతం చేసి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.గత ఐదు సంవత్సరాలుగా జిల్లా పరిషత్తు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజలందరికీ మెరుగైన సేవలు అందించడం జరిగిందని రాష్ట్రంలోనే సిద్దిపేట జిల్లా మొదటి స్థానంలో నిలుపుకోవడం జరిగిందని అన్నారు. ఇందుకోసం కృషి చేసిన ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు పార్లమెంట్ సభ్యులు జిల్లా జడ్పీటీసీ సభ్యులు అధికారులు, పాత్రికేయులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.అందరి భాగస్వామ్యంతోనే జిల్లా ముందువలసలో నిలబెట్టడం జరిగిందని ఇందుకోసం ఇన్ని రోజులు ఎలాగైతే కృషి చేశారో ఇకముందు కూడా మరింత ఉత్సాహంతో ప్రజలను సేవలందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసిలు రణం జ్యోతి శ్రీనివాస్, కనగండ్ల కవిత తిరుపతి, కడతల రవీందర్ రెడ్డి భూక్య మంగ కోఆప్షన్ మెంబర్ సయ్యద్ రహీముద్దీన్, మరియు జెడ్పీ సీఈఓ రమేష్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు

## పొలాల్లోకి కాలుష్యపు జలాలు వదులు తున్న "ఎమ్మెన్నార్ పరిశ్రమ" పై కలెక్టర్ కి పిర్యాదు



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి
సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం మల్కాపూర్ గ్రామ శివారులో ఉన్న ఎమ్మెన్నార్ పరిశ్రమ పై తగు చర్యలు తీసుకోవాలని అదే గ్రామానికి చెందిన పోతగొని సురేష్ గౌడ్ సోమవారం నాడు ప్రజావాణి లొ జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేశాడు. అనంతరం విలేకరులకు ప్రెస్ నోట్ ద్వారా తనకు గ్రామ ప్రజలకు జరిగే నష్టాన్ని గురించి వివరించారు. మల్కాపూర్ లొ తనకు సర్వే నెంబరు 333 ఎ లొ 1 ఎకరా 8 గుంటల పొలము కలదని అది ఆ పరిశ్రమను అనుకోని ఉండటమే తనకు శాపంగా మారిందని ఆవేదన చెందాడు. పరిశ్రమ యాజమాన్యం తన పొలాల్లోకి అక్రమంగ కాలుష్య వ్యర్థ జలాలను వదులుతుద ని, చెప్పాడు. దాంతో ఏ పంట వేసిన పంట వేసిన పండటం లేదని ఆవేదన చెందాడు. తనదే కాకుండా ఈ కాలుష్య వ్యర్థ జలాల వల్ల తన తొ పాటు పేద రైతులకు చెందిన 50 ఎకరాల పొలం పంట పండించడానికి పనికి రాకుండా పోయిందని చెప్పారు. పరిశ్రమ కాలుష్యపు కోరల్లో 200 కుటుంబాలు చిక్కుకున్నాయని పంటలు పండక దాంతో వారు వ్యవసాయం మానేసి కూలీలుగా మారారని ఆవేదన వ్యక్తంచేశారు. అదేకాకుండా ఈ కాలుష్యపు నీటి వల్ల ప్రజలకు అనేక వ్యాధులు సోకుతున్నాయని అన్నారు. ఈ కాలుష్యపు నీటిని తాగి పశువుల, జంతువులు, పక్షులు మృత్యువాత పడుతున్నాయని ఆందోళన చెందారు. అందుకొరకె కలెక్టర్ గారు వెంటనె స్పందించి తమకు న్యాయం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. అక్రమంగా కాలుష్యపు వ్యర్థ జలాలను వదులుతున్న ఎమ్మెన్నార్ పరిశ్రమ పై తగు చర్యలు తీసుకొని కాలుష్యపు నీటిని బయటకు వదల కుండా చర్యలు చేపట్టి మల్కాపూర్ రైతులను, గ్రామ ప్రజలను కాలుష్యపు కోరల నుండి రక్షించాలని విజ్ఞప్తి చేశారు.

## అర్హులైన ప్రతి విద్యార్థి న్యాయం చేయాలి

### గురుకులం పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

### యుఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వీరబాబు




అక్షర విజేత మరిపెడ:-
యుఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు మాట్లాడుతూ హైదరాబాదులో మాసబ్ ట్యాంక్ సోషల్ వెల్ఫేర్ కార్యాలయంలో సెక్రెటరీ ని కలవడం కోసం వెళ్లడం జరిగింది వీరబాబు మాట్లాడుతూ సెక్రటరీ తో గురుకుల పాఠశాల చదువుతున్న ప్రతి విద్యార్థికి సొంత జిల్లాకు ట్రాన్స్ఫర్ పెట్టుకున్న విద్యార్థికి వేగవంతంగా సొంత ప్రాంతానికి ట్రాన్స్ఫర్ చేయాలని ట్రాన్స్ఫర్ చేయకపోవడం వల్ల విద్యార్థులు మారుమూల గ్రామాల నుంచి మారుమూల తండాల నుంచి ఇతర జిల్లాలకు వెళ్లడానికి ఇబ్బందులు గురవుతున్నారని వీరబాబు ఆవేదన వ్యక్తం చేశారు గురుకులం పాఠశాలలో ప్రతి తరగతికి 20%అడ్మిషన్లు అధికంగా ఇవ్వాలని వారు అన్నారు గురుకుల పాఠశాలకు హాస్టల్కు నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యార్థుల సమస్యలను తక్షణమే మధ్య శాఖ అధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపి విద్యార్థులకు వర్షాకాలం తన ఆరోగ్యం బారిన పడకుండా చర్యలు చేపట్టాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ నాయకులు బచ్చలి కైలాస్ నాగ సుధాకర్ శ్రీధర్ ప్రణయ్ భవన్ వినయ్ శ్రీకాంత్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసిన మర్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్



అక్షర విజేత గజ్వేల్ (మర్కుక్ )
సిద్దిపేట జిల్లా మర్కుక్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్ ఆదివారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఎర్రవల్లి లోని కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా అచ్చం గారి భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ను మర్యాద పూర్వకంగా కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగిందని, భాస్కర్ బాగున్నావా అని పేరు పెట్టి పిలవడం సంతోషకరంగా ఉందని అన్నారు. ఆనాడు తెలంగాణ ఉద్యమ సమయంలో ఎలా అయితే ఉన్నారో ఇప్పుడు కూడా అదే ప్రేమ అభిమానం ఉన్న తెలంగాణ అధినేత కేసిఆర్ అని అన్నారు. తెలంగాణ సాధించిన గులాబీ అధినేత కేసిఆర్ కు రాష్ట్ర ప్రజలు రుణపడి ఉంటామని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఉన్నతమైన చదువులు చదివి తల్లిదండ్రులకు గురువులకు పాఠశాలకు మంచి పేరు తేవాలి మహేశ్వరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ధనంజయ్



అక్షర విజేత మహేశ్వరం
ఇన్స్పైర్ అండ్ ఇగ్నైయిట్ ఫౌండేషన్" వారి ఆధ్వర్యంలో కెఎల్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,సార్ సౌజన్యంతో మరియు ఆర్థిక సహకారంతో మోడల్ స్కూల్లో 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సుమారు 400 మంది విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం,శాస్త్రీయ పరమైన ఆలోచన,కమ్యూనికేషన్స్ స్కిల్స్,దేశభక్తి,పెద్దలను, తల్లితండ్రులను మరియు ఉపాధ్యాయులను గౌరవించడం లాంటి నైతిక విలువలను బోధించి అదేవిధంగా విద్యార్థుల్లో వున్న ఆత్మన్యూనత భావాన్ని పోగొట్టే విధంగా చక్కని సందేశాన్నిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఆద్యంతం పిల్లలను ఉత్తేజపరుస్తూ వారికి అర్థం అయ్యేరీతిలో ఉపన్యాసాలు ఇచ్చిన మోటివేషన్ స్పీకర్స్ రంజిత్ సార్, సుధాకర్ సార్ అండ్ శ్రీరామ్ సార్ వాళ్ళను ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు సత్కరించి సన్మానించారు.మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ధనుంజయ్ సార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ఇంత చక్కటి కార్యక్రమాలను మహేశ్వరం నియోజకవర్గం వ్యాప్తంగా మరియు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలనే ఆలోచనతో పాటు ఆర్థిక సహాయం చేస్తున్న కేఎల్ఆర్,ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రిన్సిపాల్ వారి సేవలను కొనియాడారు. విద్యార్థులు వ్యక్తిగతంగా అభివృద్ధి చెందడంతో పాటు శాస్త్రీయమైన ఆలోచన ధోరణి కలిగి వుంటేనే ప్రస్తుతం సమాజంలో ఉద్యోగాలు,హోదా మరియు మంచి గుర్తింపు వస్తుందని వీటిని పెంచుకునే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ పోటీ సమాజంలో క్రమశిక్షణ,జ్ఞానం మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ ఉంటేనే మనం అభివృద్ధి చెందగలం కాబట్టి విద్యార్థులందరూ తప్పకుండా తల్లిదండ్రులు మరియు గురువులు చెప్పినటువంటి విషయాలను నేర్చుకుంటూ ఉన్నత మైనటువంటి చదువులు చదివి తల్లిదండ్రులకు, గురువులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు

## రైతులు వరి నారుమళ్ళు సకాలంలో పోసుకోవాలి



అక్షర విజేత గజ్వేల్
మర్కుక్ వరి సాగు చేసే రైతులు సకాలంలో వరి నార్లు పోసుకోవాలని మండల రైతులకు వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి నారుమడ్ల పట్ల పలు సూచనలు సూచించారు. మర్కుక్ మండలంలో వివిధ గ్రామాల్లో నారు మళ్లను పరిశీలించారు. మన మండలలో రైతులు వానాకాలంలో నార్లు ఆలస్యంగా పోసుకుంటున్నారని దీని ద్వారా పంట దిగుబడి తక్కువ వచ్చే అవకాశం ఉందని ఇప్పుడు తొందరగా నార్లు పోసుకుంటే యాసంగిలో ముందుగా వరి వేసుకోవడానికి అవకాశాలు ఉన్నాయని అన్నారు. మరియు యాసంగి పంట సమయంలో వడగండ్ల వర్షాలు కురిసి వడ్లు రాలిపోవడం వల్ల రైతుల నష్టపోతున్నారని రైతులకు జాగ్రత్తలు వివరించారు. కావున రైతులు దీర్ఘకాలిక రకాలను (150 రోజుల) జూన్ చివరి వరకు మద్దకాలిక రకాలను (135 రోజులు) జూలై 15 లోపు స్వల్పకాలిక రకాలను(120రోజులు) జూలై చివరి వరకు నార్లు పోసుకోవాలి అని సూచించారు. నారుమడిని బాగా దున్నిన తర్వాత అనగా రెండు లేదా మూడు సార్లు దమ్ముచేసి చదును చేసుకోవాలి అని మండల రైతులతో అన్నారు. నారు మడిలో కొంచెం ఎత్తులో నీరు పెట్టడానికి, తీయడానికి వీలుగా కాలువలను ఏర్పాటు చేసుకుంటే మంచిదనీ అన్నారు.ఎకరానికి సరిపడే నారుమడికి విత్తనం చల్లెముందు కిలో నత్రజని, 12-14 రోజులకు మరో కిలో నత్రజని వేసుకోవాలని అన్నారు. కిలో భాస్వరం, కిలో పొటాష్ ఎరువులను దుక్కిలో చల్లుకోవాలని సూచించారు. జింకు లోప సవరణకు లీటరు నీటికి 2 గ్రాముల జింక్ సల్ఫేట్ కలిపిన ద్రావణాన్ని పిచికారీ చేయాలని అన్నారు. మెట్ట నారుమడిలో ఇనుప ధాతు లోపాన్ని గమనిస్తే సరిచేసుకోవాలని మరియు నారు పీకే ఏడు రోజుల ముందు ఒక్కో గుంట విస్తీర్ణానికి 400 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు ఇసుకలో కలిపి చల్లుకోవాలిని పలుచగా నీరు ఉంచాలని మండల రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రజినీకాంత్,రైతులు పాల్గొన్నారు.

## గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నరసింహను పరామర్శించిన ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్



అక్షర విజేత వీపనగండ్ల:
వీపనగండ్ల మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ తండ్రి నరసింహ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్ సోమవారం గాంధీ ఆసుపత్రికి వెళ్లి బాధితుని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు మరి సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నరసింహ ను పరామర్శించడం జరిగిందని వైద్యులతో మాట్లాడి బాధితులకి మెరుగైన చికిత్స అందించాలని కోరినట్లు తెలిపారు.

## రైతు రుణమాఫీ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన మహేశ్వ రం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి




అక్షర విజేత మహేశ్వరం
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల వరకు రైతులు బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని క్యాబినెట్ మీటింగ్ లో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, మహేశ్వరం మండలం నాయకులతో కలిసి హర్షం చేశారు.రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు దఫాలుగా రుణమాఫీ విడతల వారీగా చేయడంవల్ల అవి వడ్డీకే సరిపోయిందన్నారు.కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని రైతుల సంక్షేమం కోసం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందన్నారు.లో కోట్ల రూపాయలు మాఫీ కానున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘు ఉమా రెడ్డి కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఎంపీపీ సునీత అంద్య నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు బంగారు గల లాజర్ ఆవుల యాదయ్య ప్రశాంత్ రెడ్డి మాజీ జెడ్పిటిసి జంగయ్య ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజు నాయక్ వత్తుల రఘుపతి గధగూటి జంగయ్య పాండు నాయక్ ఇంద్రకంటి వెంకటేష్ ఏపూరి నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు

## తెయూ హాస్టల్స్ ను తనిఖీ చేసిన చీఫ్ వార్డెన్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతనిధి : తెలంగాణ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి ఆదేశానుసారం ఓల్డ్ బాయ్స్, న్యూ బాయ్స్, గర్ల్స్ హాస్టల్స్ ను చీఫ్ వార్డెన్, వార్డెన్ తనిఖీ చేశారు. హాస్టల్లో పనిచేస్తున్నటువంటి వర్కర్స్, మెస్ కమిటీ మెంబర్స్ తో మీటింగ్ పెట్టి పరిసరాల పరిశుభ్రతతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందించుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో వాడుతున్న సరుకుల దుకాణదారిని మార్చి కొత్త దుకాణదారన్ని నియమించారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, తాజా సరుకులను వంటకు వినియోగించాలని వర్కర్స్ అప్రమత్తంగా ఉన్ననట్లయితే వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## జిజిహెచ్ లో జూడాల సమ్మె



అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మౌళిక సదుపాయాలతో పాటు స్టైఫండ్ ను అందించాలని కొరతూ జిల్లా కేంద్రంలోని జిజిహెచ్ ఎదుట సోమవారం జూనియర్ డాక్టర్లు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా జూడ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ చంద్రకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన తమకు రావాల్సిన నెలసరి వేతనాలు సకాలంలో అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంతోమంది పేద రోగులకు వైద్యం అందించే తమకు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైన చర్య కాదన్నారు. ఇటీవల రాష్ట్ర ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ, జూనియర్ డాక్టర్లకు సరైన వేతనం అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ సరైన జీవో ఎందుకు విడుదల చేయలేరని వారు ప్రశ్నించారు. హైదరాబాద్, వరంగల్ తర్వాత అతిపెద్ద ఆస్పత్రి అయిన నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతినిత్యం 200 మంది జూనియర్ డాక్టర్లు విధులు నిర్వహిస్తుంటారని, అయితే సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలానే మొండివైఖరి వ్యవహరిస్తే ఇప్పటికే ఓపి, ఐపీ సేవలో తమ జూడాలు విధులు నిర్వహిస్తున్న సందర్భంగా తమ సమస్యలను పరిష్కరించని పక్షంలో, రాబోయే రోజుల్లో ఎమర్జెన్సీ సేవలు కూడా బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు తరహాలో జూనియర్ డాక్టర్లకు కూడా తెలంగాణలో కూడా సరైన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర జూడ ఉపాధ్యక్షులు సురేష్ నీరుడి, హరిత కృష్ణ, రాష్ట్ర జూడ సంఘం జాయింట్ సెక్రెటరీ షఫీతదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వంశీకృష్ణ కు మంత్రి పదవి ఇవ్వాలి

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు ప్లేకార్డ్ ల తో విన్నవించినా ఎన్ ఎస్ యూ ఐ యూత్ కాంగ్రెస్ నేతలు



అక్షర విజేత:అచ్చంపేట

శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామీ దేవాలయం కు వెల్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని మన్ననూర్ లింగమయ్య స్వామీ దేవాలయం వద్ద యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యూ ఐ నేతలు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కు మంత్రీ పదవి ఇవ్వాలి అని ప్లె కార్డ్స్ తొ విన్నవించు కోవడం జరిగింది.

గాంధీ కుటుంబానికి విధేయుడు,గత 35. స ల నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం,కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అహర్నిశలు శ్రమించరు అని త్వరలో జరిగే కేబినెట్ లో వంశీకృష్ణ కు మంత్రి పదవి ఇవ్వాలి అని అన్నారు.యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ వి చత్రు నాయక్,రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్,ఎన్ ఎస్ యూ ఐ జిల్ల అధ్యక్షులు రామవత్ సంతోష్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాశరథి పవన్,హనుమంతు నాయక్, జబ్బు వెంకట్,నరసింహ, దేవేందర్,శివ,శేఖర్ గౌడ్, వెంకటేష్,రంజిత్,మధు,సాయి రాథోడ్ పాల్గొన్నారు.

## పుకరులను నమ్మవద్దు

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





అక్షర విజేత గజ్వేల్ :

గజ్వేల్ నియోజకవర్గం లోని 4 మార్కెట్ కమిటీలకు సంబంధించిన పదవులు ఇంకా ఎవరికి ఇవ్వలేదని , అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందరిని సంప్రదించిన తర్వాతనే మార్కెట్ కమిటీ చైర్మన్ లను, వైస్ చైర్మన్ లను, డైరెక్టర్లను, అధికారికంగా ప్రకటిస్తామని మంత్రి నాగేశ్వరరావు అన్నారు. వార్తా పత్రికలలో వస్తున్న పుకరులను నమ్మవద్దు అని అన్నారు. ఏకపక్ష నిర్ణయాలు తీసుకోము అని అన్నారు . ఈ మేరకు అందరికీ న్యాయం చేయాలని గజ్వేల్ నియోజక వర్గంలోనీ అన్ని మండలాల నుంచి తరలి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి మరియు ఉమ్మడి జిల్లా మంత్రి దామోదర రాజనరసింహ కి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు , మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ , బయ్యారం మల్లా రెడ్డి , సిద్దిపేట జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కొమ్ము విజయ్ కుమార్, వెంకట్ రామ్ రెడ్డి, నాయిని యాదగిరి , రాచకొండ ప్రశాంత్ శ్రీనివాస్ గుప్త. వడ్ల కొండ రవీందర్ గౌడ్, అనిల్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు నాగేశ్వరరావు కి మరియు ఉమ్మడి జిల్లా మంత్రి దామోదర రాజనరసింహ కి వినతి పత్రం అందజేశారు.

ఈకార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు , మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ , బయ్యారం మల్లా రెడ్డి , సిద్దిపేట జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కొమ్ము విజయ్ కుమార్, వెంకట్ రామ్ రెడ్డి, నాయిని యాదగిరి , రాచకొండ ప్రశాంత్ శ్రీనివాస్ గుప్త. వడ్ల కొండ రవీందర్ గౌడ్,

అనిల్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## బహుమతి ప్రధానోత్సవం

అక్షర విజేత గజ్వేల్:(మర్కుక్ )



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో గత 15 రోజులుగా ఎర్రవల్లి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఎర్రవల్లి, మర్కుక్ మధ్య ఫైనల్ మ్యాచ్ తో ముగిసింది.మర్కుక్ జట్టు విజయం సాధించగా , ఎర్రవల్లి జట్టు రన్నరప్ గా నిలిచింది. అనంతరంవిజేతలకు మొదటి బహుమతి 11 వేల రూపాయలు లెజెండ్ యూత్ అసోసియేషన్ వారు అందజేశారు.రెండవ బహుమతి 5వేల రూపాయలు మాజీ ప్యాక్స్ వైస్ చైర్మన్ బాలరాజు అందజేశారు.ఇరుజట్లకు బహుమతులను గజ్వేల్ బార్ అసోసియేషన్ చైర్మన్,రోటరీ క్లబ్ గజ్వేల్ శాఖ అధ్యక్షులు చెన్ రాజ్ పాండరి ఆర్థిక సహకారంతో అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ధనలక్ష్మి కృష్ణ, మర్కుక్ మండల స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ చెన్ రాజ్ కృష్ణ, మర్కుక్ సీనియర్ ప్లేయర్ సంతోష్, లెజెండ్ యూత్ అసోసియేషన్ సభ్యులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ చెన్ రాజ్ కృష్ణ, మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ ని ఇంతటి ఘన విజయం చేసిన కమ్మరి బాలరాజు,చెన్ రాజ్ పండరి లెజండ్ యూత్ అసోసియేషన్ సభ్యులకు,టోర్నమెంట్ లో పాల్గొన్న అన్ని గ్రామాల క్రికెట్ టీంలకు, క్రికెట్ క్లబ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో 51 ఫిర్యాదులు.

అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో



ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో నిర్వహిస్తున్నారు.పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో సోమవారం ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ, "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం"(పి.జి.ఆర్.ఎస్) ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి, బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 51 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ గారితోపాటు డి.సి.పి.లు కె.శ్రీనివాసరావు , అధిరాజ్ సింగ్ రాణా, క్రైమ్ ఏ.సి.పి. స్రవంతి రాయ్ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

## పాల బిల్లు కోసం రైతుల ఆందోళన

### పాల డబ్బాలతో రోడ్డు ఎక్కిన రైతులు

### బి ఎస్ పి,బిఆర్ఎస్,టిడిపి మద్దతు



అక్షర విజేత,చారకొండ:

చారకొండ,కల్వకుర్తి,వెల్దండ మండలాలలోని జూపల్లి,తాండ్ర,పోతేపల్లి గ్రామాల పాల రైతులు గత రెండు నెలలుగా పాల బిల్లు రావడం లేదు అని సోమవారం రైతులు తాండ్ర గేట్ జాతీయ రహదారిపై బైటాయించి నిరసన తెలియజేయడం జరిగింది.బి ఎస్ పి తాలూకా ఇంచార్జ్ ఆంజనేయులు మాట్లాడుతూ రెండు నెలలుగా విజయ డైరీ లో పాలు పోస్తున్న రైతులకు పాల బిల్లు రాకుంటే కుటుంబం పరిస్థితులు ఎలా గడుస్తాయి,ఒక్కొక రైతు కు కనీసం 50,000 వేల రూపాయలు పైగా రావాలి అని వాపోయారు పాల బిల్లు రాకుంటే రైతు లు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడికి పిలుపునిస్తాము అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మైబు, టిడిపి రాష్ట్ర నాయకులు ఆనంద్,పొట్టి శ్రీను ముద్రకొల్లు శివయ్య,కమ్మరి రంగయ్య,రైతు లు తాండ్ర,పోతెపల్లి,జూపల్లి రైతులు కుమ్మరి హనుమంతు,సంతోష్ రెడ్డి,మల్లేష్,కృష్ణ, జంగయ్య తదితరులు పాల బిల్లు రాకుంటే రైతు లు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడికి పిలుపునిస్తాము అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మైబు, టిడిపి రాష్ట్ర నాయకులు ఆనంద్,పొట్టి శ్రీను ముద్రకొల్లు శివయ్య,కమ్మరి రంగయ్య,రైతు లు తాండ్ర,పోతెపల్లి,జూపల్లి రైతులు కుమ్మరి హనుమంతు,సంతోష్ రెడ్డి,మల్లేష్,కృష్ణ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు..

## 5 సంతకాలకు ఆమోదంతో నవశకానికి నిజమైన ఆరంభం: ప్రత్తిపాటి

### సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



అక్షర విజేత చిలకలూరిపేట

రాష్ట్ర తొలి మంత్రివర్గ సమావేశంలోనే ముఖ్యమంత్రి మొదటిరోజు చేసిన అయిదు సంతకాలకు ఆమోదంతో నవశకానికి నిజమైన ఆరంభం పలికారని హర్షం వ్యక్తం చేశారు మాజీమంత్రి, చిలక లూరి పేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. అయిదుసంతకాలకు ఆమోదంతో పాటు ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరించాలన్న నిర్ణయంతో తెలుగువారి ఆత్మగౌరవాన్ని కూడా కాపాడారని ముఖ్యమంత్రి, మంత్రిమండలికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర తొలి మంత్రివర్గ సమావేశం సందర్భంగా సోమవారం పల్నాడు జిల్లా సహచర ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు ప్రత్తిపాటి. అనంతరం ఆయన మాట్లా డుతూ రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి 1వ తేదీనే రూ.7వేల చొప్పున ఇంటికే పింఛను అందించ డం ద్వారా భారతదేశ సంక్షేమచరిత్రలోనే కూటమి ప్రభుత్వం కొత్త రికార్డు సృష్టించనుందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను, అంతేస్ఫూర్తితో నిలబెట్టుకుంటున్న ఇలాంటి ప్రభుత్వం భాగస్వామి అయినందుకు ఎంతో గర్వపడుతున్నట్లు తెలిపారు ప్రత్తిపాటి. అంతకు ముందు సహచర ఎమ్మెల్యే లతో నూతన డీజీపీని కలసి శుభాకాంక్షలు తెలిపామని,.. పల్నాడుల్లో ఎన్నికల అనంతరం పరిస్థితులు వివరించి తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఈ సందర్భంగా వెల్లడించారు.

## జే బ్రాండ్ల పేరుతో ప్రజల ఆరోగ్యంతో జగన్ చెలగాటం

### జగన్ సర్కార్ మద్యం విధానంపై సమగ్ర విచారణ జరపాలి

### జనసేన సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

అక్షర విజేత చిలకలూరిపేట



చిలకలూరిపేట:ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి జె బ్రాండ్ల పేరుతో దోపిడికి పాల్పడిన జగన్ సర్కర్ అవినీతిపై విచారణ జరపాలని జనసేన సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి కోరారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ సంపూర్ణ మద్యపాన నిషేదం అంటూ అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం అమ్మకాల ద్వారా ఆదాయం పెంపుపై తీవ్రంగా దృష్టి సారించిన ప్రభుత్వం టార్గెట్లు పెట్టి మరీ ఎక్సైజ్ శాఖపై బాగా ఒత్తిడి పెంచిందని. తద్వారా జనాలతో పూటుగా నాసిరకం మందు తాగించిందని మండి పడ్డారు. మద్యపాన నిషేదం అమలు చేసి, ఓట్లు అడుగుతామని చెప్పిన జగన్ ఆ విషయం విస్మరించి, ప్రజల ఆరోగ్యాన్ని హరించి వేసి మద్యం వ్యాపారం చేశారని వెల్లడించారు.

కోట్ల రూపాయాల దోపిడిపై విచారణ నిర్వహించాలి...

మద్యం పేరుతో కోట్ల రూపాయాల అవినీతికి పాల్పడిన నాటి అధికారులు, ప్రజా ప్రతినిధులను బాధ్యులను చేయాలని, వారిపై పూర్తి విచారణ జరిపి ప్రజాధనాన్ని వెనక్కు రప్పించాలని బాలాజి కోరారు. మద్యం తయారీ కంపెనీలను వైసీపీ నాయకులు ఆక్రమించుకుని నాసిరకం మద్యాన్ని తయా రు చేసి దానిని ప్రభుత్వ మద్యం షాపుల ద్వారా విక్ర యాలు జరిపేవాళ్లని, వాటిలో ప్రజల ఆరోగ్యాన్ని తినేసే రసాయనాలు ఉన్నాయని గగ్గోలు పెట్టినా జగన్‌కి పట్టిం పు లేకుండాపోయిందని వెల్లడించారు. ఐదేళ్ల కాలంలో వందలాది మంది ప్రజలు నాసిరకం మద్యం సేవించి మృత్యువాత పడ్డారని పేర్కొన్నారు. వీరి మరణాలకు కారకులైన వైసీపీ నేతలు, అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతిపక్ష నేతగా మద్యాన్ని పేదల రక్తమాంసాలతో పోల్చిన జగన్, అధికారంలోకి వచ్చాక అదే మద్యం ఆదాయాన్ని డ్రాకులా కన్నా పైశాచికంగా తాగించేశారన్నారు. సర్కారీ దుకాణాలు తెరిపించి, పిచ్చిబ్రాండ్లు తాగించి, ప్రజారోగ్యాన్ని గుల్లచేశారన్నారు. . దాదాపు 3లక్షల 14 వేల కోట్ల రూపాయల మేర నిరుపేదల కష్టార్జితాన్ని జగన్ జలగలా పీల్చారని వెల్లడించారు. మద్యం ఆదాయాన్ని మహదానందంగా ముద్దుచేసిన జగన్ జే బ్రాండ్లతో లక్షల మంది జీవితాల్ని బలిపీఠంపైకి నెట్టారన్నారు. ఈ విషయాలపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని బాలాజి కోరారు.



## గురుకుల డిగ్రీ కాలేజీకి మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ 25వేల రూపాయల విలువగల సీలింగ్ ఫ్యాన్లు అందజేత.



అక్షర విజేత.రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట పట్టణానికి నూతనంగా మెదక్ నుండి రామాయంపేటకు తరలించిన వచ్చిన తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల డిగ్రీ కాలేజీకి రామాయంపేట మున్సిపల్ చైర్మన్ శ్రీ పల్లె జితేందర్ గౌడ్ విద్యార్థినిలకు ఇబ్బందికరంగా ఉన్నందున ప్రిన్సిపాల్ దృష్టికి తెచ్చినందున చైర్మన్ తన స్వతాగా 25 వేల రూపాయల విలువ గల సీలింగ్ ఫ్యాన్లు ఆన్లైన్లో తెప్పించి పది ఫ్యాన్లు ప్రిన్సిపాల్ శిరీష వైస్ ప్రిన్సిపాల్ సబితా గార్లకు తన సిబ్బంది ద్వారా అందజేయడం జరిగింది. అదే మాదిరిగా ప్రిన్సిపాల్ మున్సిపల్ బోర్ నుండి వాటర్ సౌకర్యం ఏర్పాటు చేసినందుకు మున్సిపల్ చైర్మన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మినుగ శివశంకర్ నాయుడు గారి మృతదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



అక్షర విజేత చిన్నంబావి
వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని లక్ష్మిపల్లి గ్రామానికి చెందిన కృష్ణమ్మ సుధాకర్ ల కుమారుడు మినుగు శివశంకర్ నాయుడు యాక్సిడెంట్ జరిగి నిన్న హైదరాబాద్ లో మరణించినారు.లక్ష్మిపల్లి గ్రామంలో మినుగు శివశంకర్ గారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు.మినుగు శివశంకర్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెబ్బేటి రామచంద్రారెడ్డి,ఇటిక్యాల కృష్ణప్రసాద్ యాదవ్,పెబ్బేటి తేజారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామాల నాయకులు తదితరులు నివాళులార్పించారు.

## రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత మోర్తాడ్ :నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గ వేల్పూర్ మండలంలోని పడగల్ గ్రామానికి చెందిన గాదేపల్లి రమేష్ సోమవారం కారు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ప్రమాదవశాత్తు మృతి చెందిన గాదేపల్లి రమేష్ స్వ గృహానికి వెళ్లి మృతి చెందిన వ్యక్తి పార్టివ దేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించారు. మృతి చెందిన వ్యక్తి ఆత్మశాంతి కలగాలని, కుటుంబ సభ్యులను సైతం సందర్శించి పరామర్శించి, కుటుంబ సభ్యులకు మనోధర్యాన్ని అందజేశారు.

## రైతు రుణమాఫీ విషయంలో బిఆర్ఎస్ పార్టీ రైతులను మోసం చేసింది.

### ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రైతు రుణాలు మాఫీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కింది.
### కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్ ఆరోపణ.



అక్షర విజేత.రామయంపేట
మెదక్ జిల్లా రామయంపేట రైతంటే కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతు రుణమాఫీ గత టిఆర్ఎస్ బి ఆర్ఎస్ పదేండ్ల పరిపాలనలో రైతు రుణమాఫీని వాయిదాల పద్ధతిలో చెల్లిస్తామని పూర్తిగా చెల్లించకుండా తెలంగాణ ప్రజలను రైతులను మోసం చేసింది వారు చెల్లించిన ఒకటి రెండు వాయిదాలు రైతులకు మిత్తిలకు సరిపోయింది. అసలు బాకీ రెండింతలు ఐ ప్రజలకు గుదిబండల తయారయింది అందుకే ప్రజలు రైతులు ఉద్యోగులు వారికి ఎంతో విశ్వాసం కలిగిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకున్నారు 2004లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి గారు సంపూర్ణ రుణమాఫీ చేసి రైతుల చేత శభాష్ కాంగ్రెస్ అని అనిపించుకున్నారు.అదే తరహాలో నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్నారు. రాబోయే ఆగస్టు 15 కల్లా తెలంగాణ రైతాంగం రుణమాఫీ రెండు లక్షల వరకు సంపూర్ణంగా మాఫీ చేయడం జరుగుతుంది జై కాంగ్రెస్ అబద్దాల హరీష్ రావు వెంటనే వెంటనే రాజీనామా చేయాలి. తక్షణమే రాజీనామా చేయాలి.
రెండు లక్షల రుణమాఫీని ప్రభుత్వము కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న వెంటనే రాజీనామా చేస్తానన్నావు నీకు ఎలాంటి గౌరవం ఉన్న విలువలు ఉంటే వెంటనే రాజీనామా చేయాలి తక్షణమే రాజీనామా చేయాలి.
మళ్లీ వచ్చే ఎలక్షన్లో బై ఎలక్షన్ లో కూడా నిలవడం మాట ఇచ్చావా ఆ మాట ప్రకారం నువ్వు అంత గట్టిగా అంతా పట్టుగా ఎందుకు అన్నావు మాకు కూడా తెలుసు రాష్ట్ర ప్రభుత్వ ఖజానాల్లో డొల్లతనంఏడు లక్షలు కోట్ల అప్పులు కరెంటు కార్పొరేషన్. అప్పులు ఎన్నో లక్షల కోట్ల రూపాయలు ఉన్నాయని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ భూములు చాగలు ఎన్నో అమ్మాయి వేయంగా కూడా ప్రభుత్వ ఖజానా ఖాళీ ఉన్న దృష్టిలో పెట్టుకొని
రెండు లక్షల రైతు రుణ మాఫీని లాంటి పరిస్థితిలో ఒక ఆదరణ దృష్టిలో పెట్టుకొని కచ్చితంగా నువ్వు మాట్లాడడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి రామ్ చందర్ గౌడ్ తొనిగండ్ల ఎం పి టి సి మల్లన్న గారి నాగులు మెదక్ జిల్లా కార్యదర్శి బైరం రామ్ కుమార్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కోనాపూర్ సొసైటీ డైరెక్టర్ సిద్ధ రాములు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అయ్యవారిపల్లి వేణుగౌడ్ కుటుంబానికి ఆర్థిక సహాయం: చిన్నంబావి మండల ఎంపీపీ,జడ్పిటిసి



అక్షరవిజేత చిన్నంబావి
వనపర్తి జిల్లా చిన్నంబాయి మండల పరిధిలో నీ అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన వేణుగౌడ్ బ్రతుకుతెరువు నిమిత్తం పెబ్బేరు మండలములోని కొత్త సుగురు గ్రామానికి రావడం జరిగింది.అతని భార్య లావణ్య సుగురు గ్రామంలో నివాసం ఉంటూ కళ్ళు అమ్ముకొని జీవనం సాగిస్తుండేది.తన భర్త వేణు గౌడ్ జీవనోపాధి కొరకు కర్నూల్ జిల్లా లోనీ మహేశ్వర్ రెడ్డి తో లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నారు.అకస్మాత్తుగా గుండెపోటుతో చనిపోవడం జరిగింది.అందుకు లారీ ఓనర్ మహేశ్వర్ రెడ్డితో మాట్లాడి వేణు గౌడ్ కు ఐదు నెలల ఏకైక కూతురు ఉన్నందున చిన్నంబాయి మండలానికి చెందిన ఎంపీపీ సోమేశ్వరమ్మ,చిన్నంబాయి జెడ్పిటిసి కే సి రెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి,సహకారంతో లారీ ఓనర్ మహేశ్వర్ రెడ్డి తో మాట్లాడి లావణ్య కూతురు కు రెండు లక్షల రూపాయలు ఎంపీపీ జడ్పిటిసి సహకారంతో 2 లక్షలు ఇప్పించడం జరిగింది.అట్టి కుటుంబాన్ని ఆదుకోవడం కోసం తండ్రి కోల్పోయిన దుఃఖసాగరంలో ఉన్న కుటుంబాన్ని ఆదుకునేందుకు లారీ ఓనర్ తో మాట్లాడి సహాయం అందించినట్లు పలువురు రాజకీయ నాయకులు తెలిపారు.కార్యక్రమంలో సుగురు మాజీ సర్పంచ్ కాట మోని రాజశేఖర్ గౌడ్,వేల్లగొండ ఎంపిటిసి మహాదేవుడు గౌడ్,పెబ్బేరు ఉమ్మడి మండలం ఆంధ్రజ్యోతి రిపోర్టర్ పి రవీందర్ గౌడ్,వెంకటాపురంఎక్స్ ఎంపిటిసి దామోదర్ గౌడ్,రంగాపురం రాజు గౌడ్,సుగురు బలరాం గౌడ్,కొత్త సుగురు జయన్న,కొత్తూరు గోవిందు,తెలుగు చిన్న బాలయ్య సుగురు,మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు,తెలుగు చింతలయ్య,తెలుగు రంగన్న,ఆడేం హనుమన్న,లింగం గౌడ్,ముస్తాక్,సాకలి బాలస్వామి,కొత్త సుగురు కాశన్న,సుక్క నరసింహ,తదితరులు పాల్గొన్నారు.గౌడ్,పెబ్బేరు ఉమ్మడి మండలం ఆంధ్రజ్యోతి రిపోర్టర్ పి రవీందర్ గౌడ్,వెంకటాపురంఎక్స్ ఎంపిటిసి దామోదర్ గౌడ్,రంగాపురం రాజు గౌడ్,సుగురు బలరాం గౌడ్,కొత్త సుగురు జయన్న,కొత్తూరు గోవిందు,తెలుగు చిన్న బాలయ్య సుగురు,మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు,తెలుగు చింతలయ్య,తెలుగు రంగన్న,ఆడేం హనుమన్న,లింగం గౌడ్,ముస్తాక్,సాకలి బాలస్వామి,కొత్త సుగురు కాశన్న,సుక్క నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా విచ్చలవిడిగా పుస్తకాలు అమ్ముతున్న ప్రైవేట్ పాఠశాలలు.

### ఏబీవీపీ రామాయంపేట నగర కార్యదర్శి జాలిగామ శివ.

అక్షర విజేత. రామాయంపేట

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారింది గాని పరిపాలన విధానం మారలేదు అలాగే అధికారం మారింది గానీ అధికారుల తీరు మారలేదు మద్యంపై వచ్చే ఆదాయం మీద ఉన్న ధ్యాస విద్యార్థుల భవిష్యత్తుపై లేకపోవడం పాఠశాలను విచ్చలవిడిగా వారికి నచ్చినట్లు పుస్తకాలు అమ్ముకుంటూ పాఠశాల లు నడిపిస్తున్న పట్టించుకునే సంబంధిత నాయకులు అధికారులు లేకపోవడం శోచనీయమని "ఏబీవీపీ నగర కార్యదర్శి జలిగామ శివ" విమర్శించారు. ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు అయినా దేశ భవిష్యత్తు గాని నిర్మాణం చేసేటటువంటి విద్యారంగం మీద ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి పట్టింపు లేకుండా పోయిందని విద్యాసంస్థలు మొదలై సుమారుగా 12/13 రోజులు కావస్తున్న ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలు అత్యధిక ఫీజులు వసూలు చేస్తూ అనుమతులు లేకున్నా విద్యాసంస్థలను నిర్వహిస్తున్నారు అలాగే ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా విచ్చలవిడిగా పుస్తకాలు అమ్ముతున్నప్పటికీ ఈ యొక్క అధికారులు మొద్దు నిద్ర విడాడం లేదు.ఈరోజు బ్రాండ్ల పేరుతోటి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అమ్ముతూ ఆ సిలబస్ కాకుండా వేరే పుస్తకాలను కొంటె మీకు విద్యను ఎవరు చెప్తారు. అవి మా పాఠశాలలో చెల్లవు అంటూ బెదిరిస్తున్నారు యాజమాన్యాలు అలాగే విద్యాసంస్థలన్ని విద్యా కేంద్రాలుగా ఉండాల్సిన విషయం మరిచి ప్రభుత్వ పాలకుల ప్రోత్సాహంతో వ్యాపార కేంద్రంగా మారిపోయాయి అలాగే నూతనంగా ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలకు పైగా కావస్తున్న ఈ యొక్క రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగం గురించి మాట్లాడిన పాపాన పోలేదని ఈ యొక్క రాష్ట్రంలో మద్యానికి మంత్రి ఉన్నాడు కానీ విద్యకు మంత్రి కరువైపోయారనీ మద్యంపై వచ్చే ఆదాయం పై ఉన్న ధ్యాస విద్యార్థుల బంగారు భవిష్యత్తు విద్య గురించి ఆలోచించే నాథుడే కరువయ్యాలని విమర్శించారు. రాష్ట్రంలో విద్యార్థులను కూడా విడదీసి మైనార్టీ విద్యార్థులకు స్కాలర్షిప్ల ఇచ్చి బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోవడం ప్రభుత్వ చేస్తున్న ఇట్టి దురాగతాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని ఇలాంటి వింత పోకడలు సభ్య సమాజంలో తగవని ఇప్పటికైనా తక్షణమే విద్యార్థులు అందరినీ ఒకే కోణంలో చూసి అందరికీ ఫీజు రియంబర్స్మెంట్ అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేసే విధంగా సరైన పద్ధతిలో నడిపే విధంగా స్పెషల్ కమిటీని వేసి ఉద్యమంలా నిర్వహించి ఇట్టి పరిస్థితులలో చక్కదిద్దాలని లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు అందజేసి సమస్య పరిష్కరించే వరకు పోరాడుతామని ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీలని అరికట్టాలని డిమాండ్ చేశారు.

## ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు నియంత్రించాలి



అక్షరవిజేత, దేవరకొండ
భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్. సిపిఎం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి మండల స్థాయి ప్రజావాణి నిర్వహిస్తున్నటువంటి అధికారులకు ప్రైవేటు,కార్పొరేటు పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలని అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం ఎస్ఎఫ్ఐ కార్యదర్శిలు నల్ల వెంకటయ్య,బుడిగ వెంకటేష్, మనోహర్, వంశీ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ బస్సు బైక్ ఢీకొని నాపరాతి వ్యాపారి మృతి ఈ ఘటన తాండూర్ పట్టణం కొడంగల్ రోడ్డు







అక్షర విజేత,తాండూరు
తాండూరు పట్టణంలోని ఆర్టీసీ బస్సు బైక్ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఓ నాపరాతి వ్యాపారి వినోద్ కుమార్ అనే స్టోన్ వ్యాపారి మృతి చెందాడు.
స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం తాండూర్ కోడంగల్ రోడ్డు లోని శ్రీనివాస రైస్ మిల్ సమీపంలో ఆర్టీసీ బస్సు బైక్ ఎదురెదురుగా ఢీ కొనడంతో వినోద్ కుమార్ అనే నాపరాయి వ్యాపారి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. దీంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE
ENABLE
NOTIFICATION

## పట్టణ ప్రాంత మౌలిక వసతులపై ప్రజాప్రభుత్వం ప్రత్యేక దృష్టి: ప్రత్తిపాటి



అక్షర విజేత చిలకలూరిపేట
అయిదేళ్లుగా రాష్ట్రంలో పూర్తిగా నిరాదరణకు గురైన పట్టణప్రాంత మౌలిక వసతుల కల్పనపై ప్రజాప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు మాజీమంత్రి, అధికార తెలుగుదేశం పార్టీ చిలకలూ రి పేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు. తాగునీరు నుంచి రహదారులు, గృహనిర్మాణం వరకు అన్ని విషయాల్లో ఇకపై ప్రజలు స్పష్టమైన మార్పులు చూస్తారన్నారు. మరీముఖ్యంగా తాగునీటి వ్యవస్థను పూర్తిస్థాయిలో మెరుగుపరిచి, ప్రజారోగ్యాని భరోసా అందిస్తామని స్పష్టం చేశారాయన. సోమవారం ప్రత్తిపాటి పుల్లారావును చిలకలూరిపేట పట్టణం శివప్రియ నగర్ వాసులు కలిశారు. గణపవరం వెళ్లే మార్గంలో ఉన్న శివప్రియ నగర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాని విన్నవించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, రహదారులు ఏర్పాటు చేయాలని ప్రత్తిపాటి దృష్టికి తీసుకొచ్చారు. మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఇక్కట్లు పడుతున్నామని తెలిపారు. త్వరలోనే మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. గడిచిన అయిదేళ్లుగా నిధుల కేటాయింపులో వైకాపా ప్రభుత్వం, నేతల అలసత్వం కారణంగానే పట్టణాల్లో సమస్యలు మేట వేశాయని ఆవేదన వ్యక్తం చేశారు ప్రత్తిపాటి. వచ్చిన అరకొర నిధులూ దారిమళ్లించడం, వారి కమీషన్ల కక్కుర్తికే సరిపోవడం వల్ల ప్రజల సమ స్యలు తీర్చే నాథుడే లేకపోయారన్నారు. ఇకపై అలాంటి పరిస్థితి ఉండదని, గ్రామీణ, పట్టణ ప్రాంత స్థానిక సంస్థల నిధులన్నీ అక్కడి అవసరాలకే ప్రజాప్రభుత్వం ఖర్చు చేస్తుందని, ఆగి పోయిన అభివృద్ధి పనులన్నీ తిరిగి పట్టాలెక్కుతాయని హామీ ఇచ్చారు.

## గ్రాడ్యుయేషన్ 'డే' వేడుకలు



అక్షర విజేత,ప్యాపిలి:
మండల పరిధిలోని హుసేనాపురం సెక్టర్ ఏనుగుమర్రి అంగన్వాడి కేంద్రం నందు సోమవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ శంషాద్ బేగం అధ్యక్షత వహించారు. ఆటల పాటల కోసం అంగన్వాడి కి పోదాం అంటూ అంగన్వాడి చిన్నపిల్లలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడి పరిధిలోని ఐదు సంవత్సరాల నిండిన పిల్లలను స్కూల్ కి పంపించడానికి వీడ్కోలు పలుకుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీకి స్వాగతిస్తూ, ఈ గ్రాడ్యుయేషన్ డే, అంగన్వాడీ బాట కార్యక్రమలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పార్వతి, హెచ్ఎం శేక్షావలి, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ శోభారాణి, సుగుణ, శకుంతల, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంప్లిమెంట్ ఫలితాల్లోను ప్రతిభ చాటిన అర్వపల్లి యువ నాగశ్రీ



అక్షర విజేత ఖమ్మం
అర్వపల్లి యువ నాగశ్రీ మాంటిసోర్రి పాఠశాల లో 10 వ తరగతి లో 9.6 శాతంతో ప్రధమ శ్రేణి లో ప్రతిభను చాటి ఖమ్మం జిల్లా హెడ్ కోర్టర్ లో ఎస్ ఆర్ కాలేజీ లో మొదటి సంవత్సరం ఇంటర్ లో జాయిన్ అయ్యి రిజల్ట్స్ పాలితల్లో448 మార్కులు వొచ్చాయ్
తన కు వొచ్చి న మార్కుల పై సంతృప్తి చెందక ఇంప్లీమెన్ రాసి 470/462 సాధించటం తో కళాశాల యాగమాన్యం మరియు సిబ్బంది మరియు స్నేహితులు కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు

## ఎస్సై పివి రమణ కు ఘన నివాళులర్పించిన ఆంధ్ర తెలంగాణ ఎస్సైల సంఘం.

### ఆంధ్ర తెలంగాణ ఎస్సై ల వెల్ఫేర్ ఫండ్ నుండి మరియు ఏలూరు జోన్ ఎస్ఐల సంఘం నుండి ఆర్థిక సహాయం.



అక్షర విజేత కోటనందూరు .
సిఐడి డిపార్ట్మెంట్లో ఎస్సైగా పనిచేస్తూ ఆకస్మిక మరణానికి గురైన కోటనందూరు గ్రామానికి చెందిన పంపనబోయిన వెంకట రమణ యొక్క కుటుంబానికి తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ 2012వ బ్యాచ్ కు చెందిన సబ్ ఇన్స్పెక్టర్లు అందరూ కలిసి రమణ యొక్క కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునే సదుద్దేశంతో 30 లక్షల రూపాయలను 2012 బ్యాచ్ ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ వెల్ఫేర్ ఫండ్ నుండి దివంగత రమణ కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసారు.మరియు ఏలూరు జోన్ 2012 బ్యాచ్కు సంబంధించిన ఎస్సైలు ద్వారా ఈ రోజు వరకు సేకరించిన 5 లక్షల రూపాయలను వారి కుటుంబానికి అందజేశామని తెలియ చేసారు.ఈ సందర్భంగా 2012 బ్యాచ్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఎస్సైలు మాట్లాడుతూ పంపన బోయిన వెంకటరమణ సుమారు 18 సంవత్సరాల భారత సైన్యంలో ఉద్యోగ నిర్వహణ చేసి 45 సంవత్సరాల వయసులో పోలీసు ఉద్యోగం పై ఉన్నటువంటి మమకారంతో ఎస్సైగా ఎంపిక కాబడి ,ఆయన ఎక్కడ పని చేసినా అధికారులు మరియు ప్రజలతో మన్ననలను పొందినట్లు సహ ఉద్యోగులతో మరియు సిబ్బంది తో ఆయన మెలిగిన తీరు అద్భుతం అని, ఆయనను కోల్పోవడం మా బ్యాచ్ దురదృష్టం అని ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ కుటుంబానికి తమ యొక్క ప్రగాఢ సానుభూతి 2012వ బ్యాచ్ తరపున ఉమ్మడి రాష్ట్రం ఎస్ఐ లు తెలియ చేసినారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ

**కేసారి రైతులకు రెండు లక్షల రుణమాఫీ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి**

**సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గ్రామ శాఖ అధ్యక్షుడు బంగారుగళ్ళ లాజర్**



అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బంగారిగళ్ళ లాజర్ మహేశ్వరం ఆధ్వర్యంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు కార్యక్రమంలో నియోజకవర్గం సీనియర్ నాయకులు దీప భాస్కర్ రెడ్డి రఘు మా రెడ్డి కాకి ఈశ్వర్ ముదిరాజ్, వత్తుల రఘుపతి, ఎంపీపీ సునీత అంద్య నాయక్, ఇంద్రకంటి నరసింహ,గదగుట్టి జంగయ్య,మాజీ జెడ్పిటిసి జంగయ్య ఏపూరి నరసింహ, మాజీ ఎంపిటిసి పాండు నాయక్,ఆవుల యాదయ్య,ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజు నాయక్ ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ ఘాతంతో పూరి ఇల్లు దగ్ధం

**-సుమారు పది లక్షల ఆస్తి నష్టం**

**-కట్టుబట్టలతో రోడ్డు మీద పడ్డ బాధిత కుటుంబం..**

**-కోట్య తండా గ్రామపంచాయతీ పరిధిలో చోటు చేసుకున్న ఘటన**





అక్షర విజేత మరిపెడ:-
ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో పూరీ ఇల్లు పూర్తిగా దగ్ధమై సుమారు రూ. పది లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ హృదయ విదారక సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కోట్యతండ గ్రామపంచాయతీ పరిధిలోని జాల్ తండాలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. జాల్ తండా కు చెందిన మాలోతు గణేష్, సేల దంపతులు వారి పూరి ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనుల నిమిత్తం కుటుంబ సభ్యులంతా వెళ్లారు. వారి ఇంటికి ఉన్న విద్యుత్ తీగలు ఒకదానికి ఒకటి తగలడంతో ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించాయి. ఈ మంటలు పూరి గుడిసెకు ఉవ్వెత్తున అంటుకొని మంటలు వ్యాపించాయి. ఈ మంటల్లో ఇటీవల కొనుగోలు చేసిన భూమి సంబంధించిన ఇంట్లో బీరువాలో నిల్వ ఉంచిన రూ.2.75 లక్షల రూపాయల నగదు తో పాటు రెండు తులాల బంగారం, 70 తులాల వెండి, ఫ్రిడ్జ్, కూలర్, కలర్ టీవీ, నాలుగు క్వింటాల బియ్యం, బట్టలు, డబల్ కాట్ మంచం, రెండు సింగిల్ కాట్ మంచాలు, ఇటీవల కొనుగోలు చేసుకున్న రూ .77 వేల విలువైన 65 మిర్చి ప్యాకెట్లు , తమ ఇద్దరు కుమారుల హాస్టల్ కు పంపించేందుకు కొనుగోలు చేసిన పుస్తకాలు మంటల్లో పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో సుమారు పది లక్షలు ఆస్తి నష్టం వాటిలినట్టు బాధిత దంపతులు గణేష్, సేల బోరున విలపించారు. ఇంట్లో సామాగ్రి పూర్తిగా దగ్ధమై కట్టుబట్టలతో నడిరోడ్డు రోడ్డు మీద పడ్డామని బాధితులు కన్నీటిపర్వంతమయ్యారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత దంపతులు వేడుకున్నారు.

## విద్యార్థిని చదివించడానికి ముందుకు వచ్చిన విద్య ఫౌండేషన్



అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి మండల కేంద్రంలోని ఒకటో వార్డులో నివసిస్తున్న బీన వేణి అంజి అనే వ్యక్తి మూడు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు అంజి యొక్క చిన్న కూతురు అవనిత అనే ఐదు సంవత్సరాల అమ్మాయి ఇప్పుడు తల్లి నానమ్మ దగ్గర ఉంటుంది తన మనవరాలు గురించి విద్యా ఫౌండేషన్ వారిని చదువు కొరకై సంప్రదించారు విద్య ఫౌండేషన్ వారు అన్ని వివరాలు తెలుసుకొని అమ్మాయి చదువు పూర్తయ్యేంతవరకు చదివించేందుకు ముందుకు వచ్చారు అమ్మాయికి భవిష్యత్తులో ఎలాంటి చదువు చదువుకుంటాను అన్నా కూడా దాతల సహకారంతో చదివిస్తామని అన్నారు ఇప్పటికే ముగ్గురిని ఇలా దత్తత తీసుకొని చదివిస్తున్నామని ఈ అమ్మాయితో నలుగురికి ఆపన్న హస్తం అందించినట్టు అవుతుందని ఫౌండేషన్ చైర్మన్ పచునూరి తిరుపతి తెలిపారు ఈ కార్యక్రమంలో కటకం నారాయణ బొద్దుల వెంకటేశం దాసరి మునీందర్ వల్లాల జగన్ మహేష్ ని మల్లేశం పైడా మహేష్ కొంజర్ల రవి కొత్త శ్రీధర్లు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రెండు లక్షల రుణమాఫీ చేయడం, ఆమోదం తెలపడం, అమలు చేయడం పట్ల కమ్మర్పల్లి మండల, గ్రామ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు సీ.ఎం .రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్మర్పల్లి మండల, గ్రామ, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లోమేనిఫెస్టి లో మాట ఇచ్చిన ప్రకారం వరంగల్ డెక్లరేషన్ లో 2 లక్షలు రుణ మాఫీ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. దానికి క్యాబినెట్ చర్చించి ఆగస్టు 15తారీకు లోపు ఏక కాలం లో మాఫీ చేస్తామని క్యాబినెట్ తీర్మానం చేసినందు కు కాంగ్రెస్ పార్టీ కి రుణపడి ఉంటామని అన్నారు. మండలం లోని రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులకు రుణమాఫీ చేయడంపట్ల టపాసులు కాల్చి, సీట్లు పంచిపెట్టుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుంకేట రవి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగేలా ప్రవీణ్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోనగిరి భాస్కర్, తిప్పిరెడ్డి శ్రీనివాస్, పాలేపు నర్సయ్య, గోపీడీ లింగారెడ్డి, తక్కురి దేవేందర్, సుంకేట భూచ్చన్న అల్లాకొండ రాజేష్ , సింగిరెడ్డి శేఖర్, కొమ్ముల రాజేందర్ ,వెముల గంగారెడ్డి, జైడి శ్రీనివాస్, కుందేటి శ్రీనివాస్, సుంకేట శ్రీనివాస్, భూచ్చి మల్లయ్య, ప్రసాద్, సంజీవ్, రవీందర్, సృజన్, అనిల్, గంగారెడ్డి, భూమారెడ్డి, నర్సయ్య, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.






STAY CONNECTED

అక్షర విజేత NEWS

నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE ENABLE NOTIFICATION




# వర్షానికి కూలిన ఇల్లు.



అక్షర విజేత మందమర్రి

పట్టణంలోని విద్యానగర్లోని ఎస్సీ ఎస్టీ కాలనీలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి ఆవునూరి లత ఇల్లు కూలిపోయింది కూలి పని చేసుకుని జీవించే లతకు ఇద్దరు కుమారులు ఉన్నారు. మున్సిపాలిటీలో కాంట్రాక్టు లేబర్గా నిర్వహిస్తోంది. ఈ క్రమంలో ఇల్లు శిథిలావస్థకు చేరడం వర్షంతో తడవడంతో ఇల్లు కూలి పోయింది సమయానికి ఇంట్లో ఎవరు లేకపోవడం వల్ల పెను ప్రమాదం తప్పింది. ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసే ఆదుకోవాలని లతా కోరుతోంది. కాగా కూలిన ఇంటిని సోమవారం కాంగ్రెస్ నాయకులు సోతుకు సుదర్శన్,ఉపేందర్ గౌడ్ పరిశీలించారు.జరిగిన సంఘటన ను చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ స్వామికి, స్థానిక తహసిల్దార్ కు వివరించమని ప్రభుత్వ పరంగా వారిని ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంకు రమేష్, ఎండి సుకూర్ పాల్గొన్నారు.

# ప్రమాదంలో మరణించిన వ్యక్తికి యూనియన్ బ్యాంకు వారు ఏటీఎం కార్డు భీమా రెండు లక్షల 50 వేలు చెల్లింపు.



అక్షర విజేత: చింతలపూడి

చింతలపూడి మండలం అంకలాయి కొత్తగూడెం గ్రామానికి చెందిన బొప్పన నరేష్ తండ్రి నాగేశ్వరరావు సెప్టెంబర్ నెలలో ప్రమాదవశాత్తు రైలు నుంచి జారి మరణించాడు. అతను చింతలపూడి మండలం రాఘవాపురం యూనియన్ బ్యాంక్ లో అకౌంట్ ఉండి ఏటీఎం కార్డు వాడుతున్నందున అతనికి 2,50,000 రూపాయలు ఇన్సూరెన్స్ క్లైమ్ అయింది. 24-06-2024 తేదీన బ్యాంక్ మేనేజర్ బి. రవితేజ చేతుల మీదుగా చెక్ అందించారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకులో అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరు ఏటీఎం కార్డు ను ఉపయోగించుకోవాలని అన్నారు. దీనివల్ల బ్యాంకు ద్వారా వచ్చే ప్రమాద భీమా లాంటివి పొందవచ్చని అంతేకాకుండా ప్రధానమంత్రి సురక్ష భీమ బ్యాంకులో చేయించుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ పొందిన వారి కుటుంబం బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సవడం నిరంజన్ మృతి బాధాకరం

## నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



అక్షరవిజేత, దేవరకొండ

దేవరకొండ మండలం అంబటోనిగూడెం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు సవడం నిరంజన్ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు సోమవారం అంబటోనిగూడెం గ్రామంలో నిరంజన్ మృత దేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంజన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.నిరంజన్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట వేముల రాజు, అదరపు హరికృష్ణ,బొడ్డుపల్లికృష్ణ,వెంకటయ్య,సుమన్, తదితరులు పాల్గొన్నారు

# కల్వకోల్ లో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

## కల్వకోల్ చెరువు నుండి అక్రమంగా మట్టి తరలింపు

## ఫిర్యాదు చేసిన పట్టించుకునే రెవెన్యూ అధికారులు సిబ్బంది

## యదేచ్ఛగా అందరూ చూస్తుండగానే మట్టి తరలింపు

## చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ సిబ్బంది మౌనం

అక్షర విజేత మహేశ్వరం



మహేశ్వరం మండల కేంద్రం కల్వకోల్ గ్రామంలో చెరువు నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెవెన్యూ సిబ్బంది పట్టించుకోవ డంలేదని స్థానిక ప్రజలు అగ్రహ వ్యక్తం చేస్తున్నారు. కల్వకోల్ గ్రామ చెరువు నుండి భారీగా మట్టిని తరలిస్తున్న చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ సిబ్బంది మౌనం వహించ డం పట్ల పాలు అనుమానా లు వ్యక్తమవుతున్నాయి యదేచ్ఛగా అందరూ చూస్తుండగానే మట్టి తరలిస్తున్నారు ఆయన ఎవరూ పట్టించుకోకపోవడం పట్ల గ్రామస్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా రు.మట్టిని తరచూస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఏలాంటి అనుమాతులు లేకుండా చెరువు నుండి వందల ట్రిప్పుల లారీల నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు.చెరువు నుంచి మట్టిని తరలించి లక్షల రూపాయలు దండుకున్నారు. రాత్రింబవళ్లు పెద్ద పెద్ద యంత్రాలతో తవ్వుతూ భారీ వాహనాల్లో తరలిస్తున్నా అడ్డుకునే నాథుడే కరువయ్యాడు. ఈ విధ్వంస కాండ మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామంలో యథేచ్ఛగా సాగుతోంది. తక్షణమే రెవెన్యూ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఖరీఫ్ సీజన్ కు వరి విత్తనాలు పంపిణీ.



అక్షర విజేత, ప్రత్తిపాడు

ప్రతినిధి:ఏలేశ్వరం రైతులకు ఖరీఫ్ సీజన్లో నాటుకునేందుకు నాణ్యమైన వరి విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని ఏలేశ్వరం మండల అగ్రికల్చర్ ఆఫీసర్ బి. జ్యోతి తెలిపారు. మండలంలోని ఏలేశ్వరం అర్బన్, సి. రాయవరం, రమనయ్యపేట, మర్రివీడు, జె.అన్నవరం, తూర్పు లక్ష్మీపురం, తిరుమాలి, ఎర్రవరం1,2, పెద్దనాపల్లి-1,2 రైతు భరోసా కేంద్రంలలో ప్రత్తిపాడు శాసన సభ్యులు వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాలను అనుసరించి ఈ ఖరీఫ్ 2024 సీజన్ కు గాను వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు.ప్రభుత్వం నిర్ణయించిన విధంగా ఒక కేజీ వరి విత్తనానికి రూ. 5/- సబ్సిడీ తో నాణ్యమైన విత్తనాలను వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందించడం జరుగుతుందని, రైతులు విత్తనాలను ఎక్కడ కొనుగోలు చేసిన మొదటిగా మొలక శాతంను పరీక్షించుకోవాలని తెలిపారు. విత్తనాలు కావలసిన రైతులు తమ గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రానికి వెళ్లి తీసుకోవచ్చని తెలిపారు. విత్తనాలు నారు పోసుకునే ముందు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలని విత్తన శుద్ధి మందులు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అలమండ చలమయ్య, మూది.నారాయణ స్వామి,పలివెల శ్రీనివాసు, అన్ని గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, గ్రామ నాయకులు రైతు భరోసా కేంద్ర సిబ్బంది మరియు అధిక మొత్తంలో రైతులు పాల్గొనడం జరిగింది.

# శిథిలావస్థలో అర్బన్ పి ఎస్ సివినియోగంలోనికి రాని నూతన భవనం



అక్షర విజేత, ప్రత్తిపాడు

ప్రతినిధి:ఏలేశ్వరం స్థానిక దెబ్బల పాలెం వద్ద అర్బన్ హెల్త్ సెంటర్ శిధిలావస్థలో ఉన్న భవనంలోనే ఏలేశ్వరం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు.2021 సంవత్సరంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి ఏలేశ్వరం పట్టణానికి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఏర్పడింది. అప్పటినుండి ఆరోగ్య కేంద్రం



శిధిలవైపోవడానికి సిద్ధంగా ఉన్న భవనాల్లోనే నిర్వహిస్తున్నారు. 2021 సంవత్సరంలో అర్బన్ హెల్త్ సెంటర్ కు రూ 80 లక్షలు బడ్జెట్ తో నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపన అయితే చేశారు. 2024 ఎన్నికలకు ముందు హడావిడిగా భవనాన్ని అయితే ప్రారంభించారు. కానీ ఇప్పటివరకు ఆ భవనాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్వహణకు పూర్తిస్థాయిలో అందుబాటులోనికి తీసుకురాలేదు. దీనిపై అధికారులు ,ప్రభుత్వం, నాయకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నూతన భవనంలో వైద్య సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# సింగరేణికి బొగ్గు గనులు కేటాయించాలి



అక్షర విజేత మందమర్రి

బొగ్గు గనులను కేంద్రం సింగరేణి సంస్థకు కేటాయించాలని ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ జనరల్? సెక్రటరీ కాంపెల్లి సమ్మయ్య డిమాండ్? చేశారు.సోమవారం మందమర్రిలోని ఐఎన్టీయూసీ ఆఫీస్?లో ఏరియా ఉపాధ్యక్షులు దేవి భూమయ్య ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. రాజకీయ లబ్ది కోసం బీఆర్ఎస్, బీజేపీ కలిసి సింగరేణిని ముంచే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణలోని బొగ్గు బ్లాక్లన్నీ సింగరేణి సంస్థకు అప్పగించాలని డిమాండ్? చేశారు. సింగరేణి సంస్థకు దక్కాల్సిన బొగ్గు బ్లాక్లను ప్రైవేటుకు కట్టబెట్టేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు. కొత్త గనులు కేటాయించకపోతే సింగరేణికి భవిష్యత్ ఉండదన్నారు.కేంద్రం నేరుగా తెలంగాణలోని అన్ని బొగ్గు బ్లాక్లనున సింగరేణికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త బొగ్గు గనులతో ఉద్యోగాలు, బొగ్గు ఉత్పత్తి పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మందమర్రి ఏరియాలోని బొగ్గు గనులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు,డిమాండ్లపై సింగరేణి అధికారులతో మాట్లాడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పుల్లూరి లక్ష్మణ్, రాంశెట్టి నరేందర్ నాయుడు, గొర్ల శ్రీనివాస్,బుస రాజేష్, ఐలవేణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మేకల కబేళాలో ఎక్కడ వేసిన వ్యర్థాలు అక్కడే చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు





అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి:

ఏలేశ్వరం పట్టణ పరిధిలో గల మేకల కబేళా రోగాలకు నిలయంగా మారుతుందా అంటే ?మారుతుందని చెప్పాలి. ప్రతిరోజు ముఖ్యంగా ఆదివారం, మంగళవారం రోజుల్లో ఈ కబేళాలో వందల సంఖ్యలో మేకలను వధించి అక్కడే తయారుచేసి మార్కెట్ కు విక్రయానికి తరలిస్తారు. ఇక్కడ ఆరోగ్యకరమైన వాతావరణం ఏమి కనిపించదు.వ్యర్థ పదార్థాలు ఎక్కడ వేసిన పదార్థాలు అక్కడే ఉంటాయి. వాటిని శుభ్రం చేసేందుకు నీటి సౌకర్యం కూడా ఉండదు. ఇదే ప్రదేశంలో తయారు చేసిన మేక మాంసాన్ని విక్రయానికి మార్కెట్లో తెచ్చి కేజీ రూ 800 పైనే విక్రయాలు కొనసాగిస్తున్నారు.దీనిపై పూర్తి నియంత్రణ మున్సిపల్ అధికారులపై ఉంది.కానీ ఆ దిశగా అధికారులు ఎప్పుడూ అడుగులు వేసిన పాపన లేదు. మేకను కబేళాకు తరలించే ముందు పశు వైద్యులు దానికి అనుమతి పత్రం జారీ చేయవలసి ఉంది.కానీ ఆ ప్రక్రియ ఏలేశ్వరం నగర పంచాయతీలో మచ్చుకైనా కనిపించదు.మేక మాంసం తయారై మార్కెట్ కు వచ్చిన తరువాత సానిటరీ గుమస్తా వచ్చి సీల్ వేస్తారు.అయితే ఆ మాంసం చనిపోయిన మేదా, లేకపోతే బ్రతికున్న దాని వధించి తీసుకొచ్చిందనేది 1000 డాలర్ల ప్రశ్నగానే మిగిలిపోతుంది. ప్రతి ఆదివారం తెల్లవారుజామున విక్రయదారులు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి సీలు కు సంబంధించిన మామూలు సమర్పించుకుని మేకలను కబేళాకు తరలిస్తారు.అవి ఆరోగ్యవంతమైన మేకల లేక జబ్బు పడిన మేకల అనేది పైనున్న ఆ భగవంతుడికి తెలియాలని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏలేశ్వరం పంచాయతీ నుండి నగర పంచాయతీగా రూపాంతరం చెంది సంవత్సరాలు గడుస్తున్నా పన్నుల రూపంలో ప్రజల వద్ద నుండి కాసులు ను వసూలు చేస్తున్న అభివృద్ధి మాత్రం ఆమడ దూరంలోనే ఉంది.ఇంకా అదే కబేళా నిర్వహించడంపై పలు అనుమానాలు స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా నాయకులు అధికారులు మేక మాంసం విగ్రహాలపై,కబేళాపై ప్రత్యేక దృష్టి సాధించాలని స్థానికులు కోరుకుంటున్నారు.గడుస్తున్నా పన్నుల రూపంలో ప్రజల వద్ద నుండి కాసులు ను వసూలు చేస్తున్న అభివృద్ధి మాత్రం ఆమడ దూరంలోనే ఉంది.ఇంకా అదే కబేళా నిర్వహించడంపై పలు అనుమానాలు స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా నాయకులు అధికారులు మేక మాంసం విగ్రహాలపై,కబేళాపై ప్రత్యేక దృష్టి సాధించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

15
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
మంగళవారం జూన్ 25,2024
హైదరాబాద్

## ఎల్లమ్మ దేవికి ఘనంగా బోనాల సమర్పణ

అక్షర విజేత పిట్లం.



ప్రతి ఏటా ఎల్లమ్మ దేవికి బోనాల వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. మహిళలు సంప్రదాయబద్ధంగా కొత్త బట్టలను ధరించి బోనాలను ఎత్తుకొని గ్రామ పురవీధుల గుండా శోభయాత్రను నిర్వహించారు. బోనాలను వేపరెమ్మలతో పసుపు కుంకుమలతో అందంగా అలంకరింపజేసి మహిళలందరూ ఎల్లమ్మ దేవికి కొని ఆడుతూ బోనాలను ఎత్తుకొని బాజా భజంత్రీల చప్పుడులతో ఆటపాటలతో ఎల్లమ్మ దేవి ప్రవచనాలు ఆలకిస్తూ మందిరం వద్దకు తీసుకుని వచ్చి అమ్మవారికి నైవేద్యాలను సమర్పించి మొక్కలను తీర్చుకున్నారు ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి గ్రామ ప్రజలందరికీ చల్లగా ఉంచాలని పాడిపంటలు పండాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి మహిళలు ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.



## నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**తెలంగాణ నేతకాని సంఘం జేఏసీ నాయకులు జాడి ఈశ్వర్ నేతకాని.**

అక్షర విజేత వాజేడు




ములుగు జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నేతకాని కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఏజెన్సీ ప్రాంతం లో నివసిస్తున్న నేతకాని కులస్తులకు గిరిజనులతో సమాన హక్కులు కల్పించాలని కోరుతూ తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుల సంఘం ప్రజా జేఏసీ నాయకులు జాడి ఈశ్వర్ నేతకాని ములుగు జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నాడు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని, జిల్లా కలెక్టర్ కు దరఖాస్తులు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షలకు పై చిలుకు ఉన్న మా కులస్తులను రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మా కులస్తులు అభివృద్ధికి నోచుకోవడం లేదని, దరిద్ర రేఖకు దిగువన ఉన్నారని, ఇన్ని సంవత్సరాల స్వాతంత్ర్య భారతం లో ప్రభుత్వ సంక్షేమాలు మాకు అందని ద్రాక్షలా మరాయాని, అందుకే మా కులానికి ప్రత్యేక నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో రాజుల పరిపాలన, బ్రిటిష్ పరిపాలన కంటే ముందు నుండి ఇదే ప్రాంతం లో పుట్టి, పెరిగి , ఇదే మట్టిలో కాలం చేస్తున్నామని, కానీ ఇప్పుడున్న ఏజెన్సీ చట్టాల వలన మా కులస్తులకు చదువుకున్న, ఉద్యోగ అవకాశాలు తక్కువ, వ్యవసాయం చేద్దామంటే భూమి లేదు, ఉన్న గింతంత భూమికి దిక్కు లేదు, హక్కు పత్రాలు లేవని, ప్రభుత్వం మా కులస్తులను నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలంలో మా కులస్తులను బ్రిటిష్ వాళ్ళు కొండ గిరిజనులను గుర్తించారని, భారత రాజ్యాంగ లో అది పొందుపరచక పోవడం వలన, ఏజెన్సీ చట్టాలు మాకు వర్తించక , ఈ ప్రాంతం లో చస్తూ బ్రతుకుతున్నామని , ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న మా కులస్తులకు గిరిజనులతో సమాన హక్కులు కల్పించేలా జీవో విడుదల చేసి, అమలు చేయాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు , మా నేతకాని కులానికి సరైన న్యాయం చేయని పక్షంలో అసెంబ్లిని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు , మా నేతకాని కులానికి సరైన న్యాయం చేయని పక్షంలో అసెంబ్లిని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఎస్ఓ, ఏఎన్ఎం లను సస్పెండ్ చేయాలి

అక్షరవిజేత,చిలుపూర్ :

చిలుపూర్ మండలం, రాజవరం శివారులోని ఉన్నటువంటి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో చదువుతున్న ఇస్లావత్ వర్షిని అనే విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పురుగుల మందు తాగి విద్యార్థి చనిపోవడం జరిగిందని, తక్షణమే బాధ్యులైన యస్ఓ, ఏఎన్ఎం లను తక్షణమే విధుల నుంచి తొలగించాలని కాకతీయ విశ్వవిద్యాలయం స్కాలర్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్యా హుస్సేన్ నాయక్ డిమాండ్ చేశారు. ఈరోజు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి సందర్శించి అనంతరం మృతి చెందిన విద్యార్థి వివరాలు బాలికల విద్యాలయంలో అమలవుతున్న మెనూ గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రాజవరం, పకీర తండాకు చెందిన ఇస్లావత్ వర్షిని అనే విద్యార్థినీ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్ఓ, ఏఎన్ఎం నిర్లక్ష్యంతో విద్యార్థి మృతి చెందిందని , విద్యార్థి పాఠశాల ప్రవేశం సమయంలో విద్యార్థి తీసుకెళ్లిన బ్యాగులను చెక్ చేయకుండా హాస్టల్ గదిలోకి ఎలా అనుమతించారని ప్రశ్నించారు. ఇందులో పూర్తిగా ఎస్ఓ, ఏఎన్ఎం తో ఉపాధ్యాయుల నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలిపారు . అదే విధంగా పాఠశాలలో ఉదయం విద్యార్థిని వాంతులు చేసుకున్నప్పుడు ఆసుపత్రికి తీసుకుపోవాల్సిన ఏఎన్ఎం నిర్లక్ష్యం వహించడంతో మృతి చెందడం జరిగిందని అన్నారు. పాఠశాలలో విద్యార్థి పరిస్థితులను పట్టించుకోకుండా బలవంతంగా విద్యార్థి తల్లిదండ్రులను బెదిరించి పాఠశాల ఉపాధ్యాయులకు ఏం సంబంధం లేదని అన్నట్టు బాలికల విద్యాలయం ఎస్ఓ, ఉపాధ్యాయులు విద్యార్థి తల్లి దగ్గర నుండి సంతకం తీసుకున్నారని డిమాండ్ చేశారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక విద్యార్థినీల ఈ సమస్యలు పట్టించుకోకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వ్యవహరించడం సిగ్గు చేటని అన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారికి చరావాణి ద్వారా ఫిర్యాదు చేసి, చిలుపూర్ మండల విద్యాశాఖ నోడల్ అధికారికి



ఫిర్యాదు చేశామని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్, భానోత్ భాస్కర్ నాయక్, భూక్య సిద్దు నాయక్ , లకావత్ చిరంజీవి తదితరులు పాల్గొన్నార


## ఆడబిడ్డ తుమ్మల పల్లి సావిత్రి అక్రమ భూ రిజిస్ట్రేషన్ ను ఖండిస్తున్నాం

## - టిఆర్ఎస్ (డి) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ









అక్షరవిజేత,ఖమ్మం టౌన్ :

ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ (డి) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ మాట్లాడుతూ కొనిజర్ల మండలం , గోపవరం గ్రామానికి చెందిన గుర్రం సత్యం, చంద్రమ్మ దంపతులకు 4గురు కుమారులు, ఒక్క కుమార్తె. ఇద్దరు కుమారులు చనిపోయారు.గుర్రం రామకృష్ణ, వెంకటేశ్వర్లు, ఆడబిడ్డ తుమ్మలపల్లి సావిత్రి జీవించియున్నారు.గుర్రం రామకృష్ణ యొక్క తల్లి గుర్రం చంద్రమ్మ (%ఎ/శీ%) గుర్రం సత్యం. మొత్తం భూమి 3.20 (మూడు ఎకరాల 20 కుంటలు). సర్వే నెంబర్ 60/2. దీనిలో (1) ఎకరము 20 కుంటలు చిన్న కుమారుని పేరు వెంకటేశ్వర్లు పై రిజిస్టర్ అయినది . మిగిలిన రెండు ఎకరాల భూమిని , గుర్రం రామకృష్ణ తల్లి గుర్రం చంద్రమ్మ మతిస్థిమితం లేకుండా ఉన్నప్పుడు ఆ రెండు ఎకరాల భూమిని కుమారుల సంతకం లేకుండా తన చెల్లెలు తుమ్మలపల్లి సావిత్రి అక్రమార్గాన ఫోర్జరీ సంతకం చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నది . సోదరుల సంతకాలు లేకుండా తన సోదరి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు . తుమ్మలపల్లి సావిత్రి తన కొడుకు నరేష్ కలిసి గుర్రం రామకృష్ణ మతిస్థిమితం లేని తల్లిని ఎమ్మార్వో ఆఫీస్ వద్దకు తీసుకొని వెళ్లి సోదరుల సంతకం లేకుండా అక్రమ మార్గంలో భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవడం పెద్ద క్రిమినల్ కేసుగా భావిస్తున్నాం అని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని పత్రిక ముఖంగా వేడుకున్నారు . గుర్రం సత్యం పారికత్తులలో తన నలుగురు కుమారులు పేర్లు మాత్రమే చెప్పారు గానీ ఎక్కడా తుమ్మలపల్లి సావిత్రి పేరు చెప్పలేదు . ఎప్పుడో పెండ్లయి అత్తగారింటికి వెళ్లిపోయిన తుమ్మల సావిత్రి మతిస్థిమితం లేని తల్లిని దొంగతనంగా తీసుకొని పోయి ఎమ్మార్వో ఆఫీస్ లో డబ్బులు పంచి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు . తుమ్మలపల్లి సావిత్రి తన పేరు మీద దొంగతనంగా అక్రమ మార్గంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న తన అన్న గారైన గుర్రం రామకృష్ణ రెండు ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ గనుక చేయించకపోతే ఆదివాసీ మహిళలతో ఇంటిని ముట్టడించడమే కాకుండా, ఇందిరా పార్కు వద్ద ధర్నా చేసి ప్రభుత్వం చేత ఆ రెండు ఎకరాల భూమిని గుర్రం రామకృష్ణ కు స్వాధీనం చేయించేవరకు మా పోరాటం ఆగదని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో తన తండ్రి గుర్రం రామకృష్ణ తరుపున పెద్ద కుమార్తె వెంకటరమణ , చిన్న కుమార్తె రాయల సంధ్య, పెద్దల్లుడు దొడ్డపనేని నాగేశ్వరావు పాల్గొన్నారు.

## తుని లో అన్యాయాలకు, అక్రమాలకు తావులేదు....

## విజయోత్సవ సభలో యనమల దివ్య.

అక్షర విజేత కోటనందూరు .

తుని నియోజకవర్గం లో అన్యాయాలకు అక్రమాలకు తావు లేదని ప్రజలే రాజులు రారాజులుగా ఉంటారని తుని శాసనసభ్యురాలు యనమల దివ్య అన్నారు. దివ్య కు జరిగిన అభినందన సభలో పలువురు అతిథులు నాయకులు పాల్గొన్నారు. శాసన సభ్యురాలుగా అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేసి తుని నియోజకవర్గానికి మొదటిసారిగా విచ్చేసిన దివ్యకు ఘన స్వాగతం లభించింది.తుని పట్టణం అంతా పసుపు మైమయ్యింది. మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ కుసుమంచి శోభారాణి వెంట రాగా జననిరాజనాల మధ్య దివ్య విజయోత్సవ ర్యాలీ ఘనంగా జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అభినందన సభలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీలకు సంబంధించిన ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర మంత్రి సుభాష్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా దివ్య మాట్లాడుతూ తుని నియోజకవర్గం లో తొలిసారిగా ఆదరించి అఖండ మెజార్టీ ఇచ్చి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, మీ ఇంటి ఆడపడుచు గా ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని, రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వం బలపరచాలని, అభివృద్ధి సంక్షేమం రెండు కళు ళ్ళగా కొనసాగిస్తానని, తుని నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గముగా తీర్చిదిద్దుతానని, నా ఈ ప్రయాణం మీ అందరి కోసం మీ అందరికీ అండగా ఉండి జన్మభూమి ఋణం తీర్చుకుంటానని తెలియజేశారు. నన్ను ఈ స్థాయిలో ఉంచిన తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, వీర మహిళలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.





Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNE HITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state . Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 ,